శుక్ర వారం
24-03-2023
సంపుటి - 08,
సంచిక - 278
పేజీలు - 4
వెల రూ. 5/-
Telangana
Andhra Pradesh
CEO & Editor : G. PRUDHVIRAJ

RNI NO: TELTEL/2016/73311

www.samasamajam.in

# సమ సమాజం

SAMA SAMAJAM TELUGU DAILY

తెలుగు దిన పత్రిక

○ Published From Hyderabad Circulated by Hyderabad, Rangareddy, Nalgonda, Warangal, Medak, Karimnagar, Kammam, Vishakapatnam, Vijayawada, Ongole







దేశంలోనే మొదటిసారి సహాయ పునరావాస చర్యలు చేపట్టి రైతులకు న్యాయం చేస్తామని సీఎం కేసీఆర్ స్పష్టం చేశారు. గాలివాన సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా 2 లక్షల 22వేల ఎకరాల్లో పంట నష్టం జరిగింది. మొక్కజొన్న 1,29,446, వరి 72,709 మామిడి 8,865, ఇతర పంటలు అన్ని కలిసి 17,238 ఎకరాల్లో నష్టం జరిగింది. ప్రపంచంలోనే ఎక్కడా లేనటువంటి రైతు సంక్షేమ పథకాలు తెలంగాణలో అమలవుతున్నాయి.

– సిఎం కేసీఆర్

# రైతులకు కేసీఆర్ భరోసా

## పంట నష్టం, ఎకరాకు 10 వేల పరిహారం

- కౌలు రైతులకు కూడా దీనిని వర్తింపచేస్తాం
- పంటనష్టంపై కేంద్రానికి నివేదిక ఇవ్వబోం
- గతంలో ఇచ్చిన దానికే దిక్కూదివాణం లేదు
- కేంద్రం తీరు మరీ దారుణంగా ఉంటోంది
- ఖమ్మంలో జిల్లాలో పంటనష్టాన్ని పరిశీలించిన సిఎం కెసిఆర్

**ఖమ్మం, మార్చి 23 (సమసమాజం):** పంట నష్టపోయిన రైతులను ఆదుకుంటామని, తమది రైతు ప్రభుత్వమని సిఎం కెసిఆర్ తెలిపారు. తెలంగాణలో రైతులకు అన్ని విధాలుగా అండగా ఉంటున్నామని గుర్తు చేశారు. పంట నష్టంపై గతంలో కేంద్రానికి నివేదికలు పంపినా ఎలాంటి సాయం చేయలేదని సీఎం కేసీఆర్ అన్నారు. అందుకే ఇండియాలోనే ఫస్ట్ టైం కేవలం రాష్ట్ర ప్రభుత్వమే నష్టపోయిన రైతులకు ఎకరానికి రూ.10 వేలు ఇస్తామని స్పష్టం చేశారు. నష్టపోయిన రైతులకు ఎకరానికి రూ.10 వేలు అందజేస్తామని, కౌలు రైతులను సైతం ఆదుకునేలా అధికారులకు ఆదేశాలు జారీ చేస్తామని చెప్పారు. వాళ్లక్కూడా న్యాయం చేస్తామన్నారు. ఎకరానికి రూ.10 వేల చొప్పున మొత్తం రూ.228కోట్లను ఇప్పుడే మంజూరు చేస్తున్నామని సీఎం కేసీఆర్ వివరించారు.ఇటీవల రాష్ట్రవ్యాప్తంగా వీచిన గాలివానతో వేల ఎకరాల్లో పంటలు ధ్వంసమయ్యాయి. దీంతో నష్టపోయిన రైతులను పరామర్శించేందుకు సీఎం కేసీఆర్ ఖమ్మం జిల్లా బోనకల్ మండలం రామాపురాన్ని సందర్శించారు. నష్టపోయిన రైతులతో మాట్లాడి, అకాల వర్షాలతో పాడైన వరి, మొక్కజొన్న, మామిడి పంటలను ఆయన పరిశీలించారు. మొత్తం 79 వేల ఎకరాల్లో వరిపంట నష్టానికి గురైందని సీఎం కేసీఆర్ తెలిపారు. గాలివానతో రాష్ట్ర వ్యాప్తంగా పంట నష్టం వాటిల్లిందన్న ఆయన.. రైతులు నిరాశకు గురికావల్సిన అవసరం లేదని హామీ ఇచ్చారు. దానివల్ల వ్యవసాయం ఇప్పుడిప్పుడే నిలదొక్కుకుని రైతులు స్థిరపడే పరిస్థితికి వస్తున్నారు. అప్పుల నుంచి కూడా తేరుకుంటున్నారని అన్నారు. వ్యవసాయం దండగ అని చెప్పే మూర్ఖులు ఇప్పటికీ



చాలామంది ఉన్నారు. ఈ మాటలు చెప్పేవాళ్లలో ఆర్థికవేత్తలు కూడా ఉన్నారు. కానీ మేం గర్వంగా చెబుతున్నాం.. ఇవాళ తెలంగాణ భారతదేశంలోనే నంబర్‌వన్‌గా ఉంది. పంట నష్టపరిహారంపై గతంలో కేంద్రానికి నివేదికలు పంపినా నష్టపరిహారం ఇవ్వలేదని.. ఈ విషయంలో కేంద్రానికి ఎలాంటి రిపోర్ట్స్ పంపబోమని సీఎం స్పష్టం చేశారు. తమ రైతులను తామే ఆదుకుంటామన్నారు. మహారాష్ట్ర, గుజరాత్, తమిళనాడు, కంటే కూడా అత్యధికంగా తలసరి ఆదాయం రూ. 3,05,000తో ఉంది. జీఎస్‌డీపీ పెరిగితేనే తలసరి ఆదాయం పెరుగుతుంది. జీఎస్‌డీపీ పెరుగుదలతో వ్యవసాయం పాత్రే అధికంగా ఉంది. కొన్ని సందర్భాల్లో ఈ వాటా 21 శాతం ఉంది. యావరేజ్‌గా 16 శాతం వరకు ఉంది. అని సీఎం కేసీఆర్ తెలిపారు. అద్భుతమైన వ్యవసాయం రాష్ట్రంగా తెలంగాణ అభివృద్ధి చెందిందని.. ఇది మనకు చాలా గర్వకారణమని తెలిపారు. రైతులు ఏవిధంగా నిరాశకు గురికావద్దు.. ప్రభుత్వం అండదండగా ఉంటుందని తెలిపారు. ఇంకా అద్భుతమైన వ్యవసాయ రాష్ట్రంగా రూపుదాల్చాలని చెప్పారు. దేశంలో ఓ పద్ధతి, పాడు లేదు. ఇన్సూరెన్స్ కంపెనీలకు లాభం కలిగించే బీమాలే ఉన్నాయి తప్ప రైతులకు లాభం చేసే బీమాలు, కేంద్ర ప్రభుత్వ పాలసీలు లేవు. పాత ప్రభుత్వాలు అంతే.. ఇప్పుడు

2వ పేజీలో...

---

### కోట్లమంది భారతీయుల వ్యక్తిగత

# డేటా చోరీ

- సైబర్ నేరస్థుల ముఠాను పట్టుకున్న పోలీసులు
- డేటాతో సైబర్ నేరాలకు పాల్పడుతున్న ముఠా
- జస్ట్ డయల్‌కు నోటీసులు జారీ
- వివరాలు వెల్లడించిన సైబరాబాద్ సిపి స్టీఫెన్ రవీంద్ర



**హైదరాబాద్, మార్చి 23 (సమ సమాజం):** భారతీయుల వ్యక్తిగత డేటా ను చోరీ చేస్తున్న ముఠా గుట్టు రట్టయింది. డేటా చోరీ చేస్తున్న ఆరుగురు నిందితులను సైబరా బాద్ పోలీసులు అరెస్టు చేశారు. ఆధార్, పాన్ కార్డ్ , బ్యాంకు వివరాలను కొట్టేసిన ముఠా నేరాలకు పాల్పడుతోంది. అంతే కాదు ఆ డేటాను సైబర్ నేరగాళ్లకు విక్రయిస్తున్నట్లు పోలీసులు గుర్తించారు. ముఠాను పట్టుకున్న అనంతరం సైబరాబాద్ సీపీ స్టీఫెన్ రవీంద్ర మీడియాతో మాట్లాడుతూ దేశవ్యాప్తంగా కోట్ల మందికి సంబంధించిన వ్యక్తి గత డేటాను ఈ ముఠా చోరీ చేసిందన్నారు. ఆధార్, పాన్ కార్డ్,

3వ పేజీలో...

---

### చంచల్‌గూడ జైలుకు

# తీన్మార్ మల్లన్న

- ప్రాణాలకు ప్రమాదం ఉందన్న భార్య, తల్లి
- గవర్నర్ తమిళసైని కలిసి ఫిర్యాదు



**హైదరాబాద్,మార్చి 23 (సమసమాజం):** తీన్మార్ మల్లన్నను రిమాండుకు తరలించిన అనంతరం ఆయన భార్య మమత నేరుగా గవర్నర్ తమిళి సైను కలిశారు. తన భర్తను అక్రమంగా అరెస్టు చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. అక్రమ కేసులు పెట్టి

3వ పేజీలో...

---

# కవిత పిటిషన్‌పై విచారణ వాయిదా

- 24కు బదులు 27న విచారిస్తామన్న సుప్రీం
- మరోమారు ఇడి పిలుస్తుందేమోనన్న ఆందోళన



**న్యూఢిల్లీ, మార్చి 23 (సమ సమాజం):** దేశవ్యాప్తంగా దుమారం రేపుతోన్న ఢిల్లీ మద్యం కుంభకోణం కేసులో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత పిటిషన్‌పై ఈ నెల 24న కాకుండా ఈ నెల 27న సుప్రీం కోర్టులో విచారణ జరగనుంది.

3వ పేజీలో...

---

# ఫామ్‌హౌజ్ నుంచి రైతుల వద్దకు రప్పించాం

### కెసిఆర్ పర్యటనపై బండి సంజయ్



**హైదరాబాద్, మార్చి 23 (సమసమాజం):** కేసీఆర్ అహంకారాన్ని అణిచివేసి ఫామ్ హౌస్ నుంచి పొలం వరకు తీసుకొచ్చిన ఘనత బీజేపీదేనని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ చెప్పారు. 8 ఏళ్లుగా పంట నష్టపో యిన రైతులకు కేసీఆర్ పరిహరం ఇచ్చారా అని నిలదీశారు. కేంద్రాన్ని తిట్టడమే తప్ప రైతులకు కేసీఆర్ చేసింది ఏమిటి అని ప్రశ్నించారు. రైతుల నోట్లో మట్టికొట్టిన కేసీఆర్.. కేంద్రంపై విమర్శలు చేయడం సిగ్గుచేటున్నారు. తక్షణమే సమగ్ర పంట బీమా పథకాన్ని ప్రవేశపెట్టాలని సంజయ్ డిమాండ్ చేశారు. రైతులకు మేలు చేయాలని ఉంటే ఫసల్ బీమా యోజన పథకాన్ని రాష్ట్రంలో అమలు చేయాలని చెప్పారు. ఫసల్ బీమా యోజన అమలైతే రైతులకు లాభం కలిగితే ఆ మంచి పేరు కేంద్రానికి పోతుందన్న దురుద్దేశంతోనే రాష్ట్రంలో అమలు చేయడం లేదని ఆరోపించారు. ఎన్నికలు సమీపిస్తున్న టైమ్ లో కేసీఆర్ కు రైతులు గుర్తుకువచ్చారా అని ఎద్దేవా చేశారు. ఎకరానికి రూ.10 వేలు

2వ పేజీలో...

---

# సిట్ కార్యాలయానికి రేవంత్ రాక

- భారీగా మోహరించిన పోలీసులు
- సిట్ ముందు కాంగ్రెస్ శ్రేణుల ఆందోళన



**హైదరాబాద్,మార్చి 23 (సమ సమాజం):** సిట్ విచారణకు రేవంత్ రెడ్డి హాజరయ్యారు. ప్రస్తుతం ఆయన్ను సిట్ అధికారులు విచారిస్తున్నారు. అంతకుముందు.. సిట్ కార్యాల యానికి లిబర్టీ నుంచి నడుచుకుంటూ వెళ్లారు. తన వెంట పెద్ద సంఖ్యలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు వెళ్లారు. తన వెంట తెచ్చుకున్న ఆధారాలతో రేవంత్ రెడ్డి.. సిట్ కార్యాలయం లోపలికి వెళ్లారు. రేవంత్ రాకతో హిమాయత్ నగర్ సిట్ కార్యాలయం వద్ద ఉద్రిక్తత నెలకొంది. రేవంత్ రెడ్డికి నోటీసులకు నిరసనగా కాంగ్రెస్ శ్రేణులు ఆందోళన చేపట్టారు. ఈ క్రమంలో అక్కడే ఉన్న పోలీసులు కాంగ్రెస్ కార్యకర్తలను అదుపులోకి తీసుకున్నారు. సిట్ కార్యాలయం వద్ద ఆందోళన చేసిన కాంగ్రెస్ నాయకురాలు, ఖైరతాబాద్ కార్పొరేటర్ విజ

2వ పేజీలో...

---

# దేశంలో మళ్లీ కరోనా దడ

- పెరుగుతున్న కేసులతో ఆందోళన
- 1300 మందికి పాజిటివ్‌గా గుర్తింపు

**న్యూఢిల్లీ,మార్చి 23 (సమసమాజం):** దేశంలో కరో నా వైరస్ కేసులు మళ్లీ పెరుగుతున్నాయి. గత కొన్ని రోజులుగా అదుపులోనే ఉందనుకున్న మహమ్మారి మరోసారి కోరలు చాస్తోంది. గత ఐదు రోజులుగా వెయ్యి చేరువలో కేసులు నమోదవుతున్నాయి. తాజాగా కేంద్ర వైద్య ఆరోగ్య శాఖ అధికారులు వెల్లడించిన వివరాల ప్రకారం.. గత

2వ పేజీలో...



---

### పేపర్ లీకేజ్ కేసులో

# ఇంటిదొంగలు

## ముగ్గురి అరెస్ట్‌తో తెరపైకి పలువురు పేర్లు

**హైదరాబాద్, మార్చి 23 (సమసమాజం):** టీఎస్పీఎస్సీ ఇంటి దొంగల బాగోతం బయటపడుతోంది. ప్రశ్నాపత్రం లీకేజ్ కేసు లో సిట్ విచారణలో సంచలన విషయాలు వెలుగులోకి వచ్చాయి. గ్రూప్ 1 పరీక్షలో 103 మందికి వందకుపైగా మార్కులు వచ్చినట్లు సిట్ గుర్తించింది. పబ్లిక్ సర్వీస్ కమిషన్ పేపర్ లీకేజ్ కేసులో మరో ముగ్గురిని అరెస్ట్ చేశారు. కమిషన్‌లో ఇందులో పని చేస్తున్న ఇంటిదొంగలను గుర్తించారు. వీరిలో రమేష్ కుమార్, శమీమ్, సురేష్ లను సిట్

2వ పేజీలో...




---

# రాహుల్‌కు రెండేళ్ల జైలు – వెంటనే బెయిలు

- రెండేళ్ల జైలు విధించిన సూరత్ కోర్టు
- వెంటనే బెయిల్ కూడా మంజూరు

**అహ్మదాబాద్, మార్చి 23 (సమసమాజం):** కాంగ్రెస్ అగ్రనేత, ఎంపీ రాహుల్ గాంధీ కి ఎదురుదెబ్బ తగిలింది. ప్రధాని మోదీ ఇంటిపేరుపై వివాదాస్పద వ్యాఖ్యల కేసులో గుజరాత్ సూరత్ కోర్టు గురువారం కీలక తీర్పు వెలువరించింది.

2వ పేజీలో...



# సంపాదకీయం

## పాక్ ప్రేరేపిత ఖలిస్తాన్ !



పృధ్విరాజ్ గోసుకొండ
ఎడిటర్

పాక్ ఆర్థికంగా పూర్తిగా దెబ్బతిన్నది..తినడానికి తిండిలేని దుస్థితిలో అక్కడి ప్రజలు ఉన్నారు. పెట్రో ధరలు అందుబాటులో లేవు. పన్నుల భారంతో ప్రజలు విలవిల్లాడుతున్నారు. ఉగ్రవాదం కారణంగా ఆ దేశాన్ని చేర దీయడానికి ఇస్లామిక్ దేశాలు కూడా ముందుకు రావడం లేదు. అంతర్గత సంక్షోభంలో కొట్టు మిట్టాడుతోంది. ప్రభుత్వంపై ప్రజలు తిరుగుబాటుకు సిద్ధంగా ఉన్నారు. అయినా ఆ దేశ పాలకుల బుద్ధి మారడం లేదు. వంకర బుద్దిని వదులుకోవడం లేదు. ప్రపంచంలో ఓ మంచి దేశంగా ఎదగాలన్న ఆకాంక్షను ప్రదర్శించడం లేదు. భారత్ నుంచి విడివడి ప్రత్యేక ఇస్లామిక్ దేశంగా అవతరించిన పాక్ ఆదినుంచి భారత్‌కు పక్కలె బల్లెంలా.. తయారయ్యింది. నిరంతరం ఉగ్రవాదులను పెంచి పోషిస్తోంది. ఆ ఉగ్రవాదానికి తాను బూడిద వుతున్నా పట్టించు కోకుండా భారత్‌ను దెబ్బతీసే ప్రయత్నంలో తలవంచడం లేదు. కాశ్మీర్‌ఓ చిచ్చు పెట్టి అక్కడి ప్రజలను బలవంతం మతమార్పిళ్లతో రాక్షసకాండ సాగించింది. దీనికితోడు ఆనాటి మన పాలకులు కాశ్మీర్ పట్ల అవలంబించిన విధానంతో పరిస్థితి పూర్తిగా దెబ్బతింది. ఈ క్రమంలో తాజాగా అక్కడ మళ్లీ పూర్వ వైభవం చాటుకునే అవకాశం వస్తోంది. దీనిని పాక్, ఐఎస్ఐలు జీర్ణించుకోలేక పోతున్నాయి. కాశ్మీర్ లో ఇక ఉగ్రవాదులను ప్రయోగించడం కుదరకపోవడంతో పంజాబ్‌ను తమ కార్యక్షేత్రంగా ఎంచుకుంది. ఖలిస్తాన్ ఉగ్రవాదులను చేరదీసి వారికి ఆశ్రయం ఇస్తోంది. నిజానికి నిరంతరాయంగా ఉగ్రవాదులను ఉత్పత్తి చేసే కేంద్రంగా పాక్ దశాబ్దాలుగా కొనసాగుతోంది. భారత్‌కు వ్యతిరేకంగా ఏ చిన్న అవకాశం దొరికినా వదులుకోవడం లేదు. ప్రపంచవ్యాప్తంగా పాక్ దుర్నీతిని భారత్ ఎప్పటికప్పుడు ఎండగడుతున్నా.. దాని ప్రవర్తనలో మార్పు రావడం లేదనడానికి అమృతపాల్ సింగ్ కథే తాజా ఉదాహరణ. పాక్ ఐఎస్ఐ ప్రోద్బలం..శిక్షణతో రాటుదేలని అమృతపాల్ సింగ్ భారత్‌లో మళ్లీ ఖలిస్తాన్ ఉద్యమానికి ఊపిరిపోయాలని ప్రయత్నించి భంగపడ్డాడు. పోలీసుల కన్నుగప్పి పారిపోయాడు. దీప్‌సిద్ధూ అనే నటుడు 2022 ఫిబ్రవరిలో మరణించాడు. 'వారిస్ పంజాబ్ దే' అనే సంస్థను ఇతడు స్థాపిస్తే ఇపుడు అమృత్‌పాల్ దాన్ని నడిపిస్తు న్నాడు. కేంద్రప్రభుత్వం సాగు చట్టాలు తేగా.. పంజాబ్, హర్యానా, యూపీలోని రైతులు వీటిని వ్యతిరేకిం చారు. వారి వెనుక ఉన్న శక్తులు మెల్లగా బయటకు వచ్చాయి. దశాబ్దాలుగా బీజేపీతో కలిసి ఉన్న అకాలీదళ్ పార్టీ రైతు ఉద్యమం కారణంగా విడిపోయింది. పంజాబ్ సీనియర్ కాంగ్రెస్ నేత అమరీందర్‌సింగ్ సొంత కుంపటి పెట్టుకుని, తర్వాత బీజేపీలో కలిసిపోయాడు. కాంగ్రెస్ చరణ్‌జిత్‌సింగ్ చన్నీని ముఖ్యమంత్రిగా చేస్తే అతను జనవరి 2022లో పంజాబ్ పర్యటనకు వెళ్లిన ప్రధాని నరేంద్రమోడీకి సరైన భద్రత కల్పించ కుండా 20 నిమిషాల పాటు అత్యంత ప్రమాదకర పరిస్థితి కల్పించాడు. ఆ తర్వాత వచ్చిన ఎన్నికల్లో కాంగ్రెస్ ఘోర పరాజయం పాలైంది. కానీ ఆప్ అక్కడ అధికారంలోకి వచ్చింది. అయితే అక్కడ ఆప్ డబ్బు ఎంత ఖర్చుపెట్టిందనే డొంక లాగితేనే ఇప్పుడు తెలంగాణలో కూడా చర్చ జరుగుతున్న మద్యం కుంభకోణం బయటకు వచ్చింది. అమృత్‌పాల్ భారత ప్రజాస్వామ్య దేశానికి సవాల్ విసరడం వెనుక ఉన్న అసలు శక్తులు ఎవరు అన్న కూపీని లాగుతున్నారు.

# దేశంలో మళ్లీ కరోనా దడ

(మొదటి పేజీ తరువాయి) 24 గంటల్లో 89,078 మందికి కరోనా నిర్ధారణ పరీక్షలు నిర్వహించగా.. ఏకంగా 1,300 మందికి పాజిటివ్‌గా తేలింది. ఈ స్థాయిలో కేసులు నమోదు కావడం 140 రోజుల తర్వాత ఇదే మొదటిసారి. తాజా కేసులతో దేశంలో ఇప్పటి వరకు కరోనా బారిన పడినవారి సంఖ్య 4,46,99, 418కి చేరింది. ప్రస్తుతం దేశంలో 7,605 కేసులు యాక్టివ్‌గా ఉన్నాయి. గత 24 గంటల్లో కర్ణాటక, గుజరాత్, మహారాష్ట్రలో ఒక్కొక్కరు చొప్పున మొత్తం ముగ్గురు మృతి చెందారు. తాజా మరణాలతో మొత్తం కరోనా మృతుల సంఖ్య 5,30,816కి చేరింది. ఇక కరోనా మహమ్మారి నుంచి ఇప్పటి వరకు దేశ వ్యాప్తంగా 4,41,60,997 మంది కోలుకున్నారు. ఇప్పటివరకు నమోదైన మొత్తం పాజిటివ్ కేసుల్లో 0.02 శాతం మాత్రమే యాక్టివ్‌గా ఉన్నాయని కేంద్ర వైద్య ఆరోగ్య శాఖ అధికారులు వెల్లడించారు. రికవరీ రేటు 98.79 శాతంగా, మరణాలు 1.19 శాతంగా ఉన్నాయని పేర్కొన్నారు. దేశవ్యాప్తంగా ఇప్పటివరకు 220.65 కోట్ల కరోనా వ్యాక్సిన్ డోసులను పంపిణీ చేశామని కేంద్ర వైద్య ఆరోగ్య శాఖ వెల్లడించింది.


# ఫామ్‌హౌజ్ నుంచి రైతుల వద్దకు రప్పించాం

(మొదటి పేజీ తరువాయి) సరిపోవని, రైతులకు పెట్టుబడి ఖర్చులకు కూడా రావని అన్నారు. మరోవైపు పంట నష్టంపై కేంద్రానికి నివేదిక పంపకుండా .. కేంద్రాన్ని అడగడమే దండగనడం సిగ్గుచేటని విమర్శించారు. రైతుల పక్షాన పోరాడాల్సిన కమ్యూనిస్టులు అధికార పార్టీకి భజన చేయడం విచారకరమని సంజయ్ తెలిపారు.

# కాన్వాయ్‌లోనే సీఎం భోజనం

## మంత్రులతో కలిసి కెసిఆర్ లంచ్

**వరంగల్, మార్చి 23 (సమసమాజం):** ఉమ్మడి వరంగల్, ఖమ్మం జిల్లాలో దెబ్బతిన్న పంటల పరిశీలనకు వెళ్లిన సీఎం కేసీఆర్.. తన కాన్వాయ్‌లో భోజనం చేశారు. హెలీప్యాడ్ దగ్గర కొద్దిసేపు అధికారులు కాన్వాయ్ ఆపారు. బస్సులోనే సీఎం కేసీఆర్, ఇతర మంత్రులు, ఉన్నతాధికారులు భోజనం చేశారు. గురువారం గాలి వానకు పంట నష్టపోయిన ప్రాంతాల్లో పర్యటించిన సందర్భంలో.. కేసీఆర్ అండ్ టీం ఈ విధంగా భోజనం చేయటం విశేషం. బస్సులోని ప్రజాప్రతినిధులు, అధికారులకు మంత్రి ఎర్రబెల్లి దయాకరరావు కొసరి కొసరి వడ్డించారు. పులిహోరతోపాటు ఇతర ఆహార పదార్థాలను స్వయంగా వడ్డిస్తూ.. అందరూ తిన్నారా లేదా అని మరీ మరీ అడిగారు.





ఎర్రబెల్లి వడ్డింపులో పులిహోర ఐటమ్స్ స్పెషల్ గా కనిపించింది. ఇక మంత్రులు, ఉన్నతాధికారులు సైతం ఎ÷-లాస్టిక్ బౌల్స్ లోనే తినటం విచిత్రం. అటు ఎంపీ సంతోష్ కుమార్ మాత్రం ప్లేట్ లో భోజనం చేశారు. సీఎం టూర్ అంటే అన్నీ ముందుగానే అరేంజ్ చేస్తారు అధికారులు. అయితే నాలుగు, ఐదు చోట్ల ఒకే రోజు పర్యటన చేయాల్సి రావటంతో.. టైం సరిపోదని.. బస్సులోనే ఈ విధంగా భోజనం కానిచ్చేశారు. ఎర్రబెల్లి అయితే అందరికీ స్వయంగా వడ్డిస్తూ స్పెషల్ గా కనిపించారు విజువల్స్ లో.. సీఎం కేసీఆర్ కూడా పులిహోరతోపాటు అరటి పండు తిన్నారు.. సీఎం కేసీఆర్ బస్సులో భోజనం విజువల్స్ వైరల్ అయ్యాయి.

# రైతులకు కేసీఆర్ భరోసా



(మొదటి పేజీ తరువాయి) కూడా అంతే.. చెవిటోడి ముందు శంఖం ఊదినట్లుగా ఉంది. వాళ్లకు చెప్పినా లాభం లేకుండా ఉంది. భారతదేశానికే కొత్త అగ్రికల్చర్ పాలసీ కావాలి. ఇప్పుడు ఒక డ్రామా నడుస్తోంది. మేం రాసి పంపిస్తే కేంద్ర ప్రభుత్వానికి పంపిస్తే కమిటీ ఎప్పుడొస్తుందో రిపోర్టు ఎప్పుడిస్తాడో ఆ దేవుడికే ఎరుక. దొంగలు పడ్డ ఆర్నెల్లకు కుక్కలు మొరిగినట్టుగా ఆర్నెల్ల దాకా రూపాయి రాదు. ఇప్పుడు ఉన్న కేంద్ర ప్రభుత్వం మరీ దుర్మార్గంగా ఉంది. వాళ్లకు రాజకీయాలు తప్ప ప్రజల్లేరు.. రైతులు లేరు. అందుకే కేంద్రానికి నివేదిక



పంపాలని అనుకోవట్లేదు. గతంలో పంపిన దానికే రూపాయి ఇవ్వలేదు కాబట్టి నిరసనగా ఇప్పుడు నివేదిక పంపాలని అనుకోవడం లేదు. భగవంతుడు తెలంగాణకు ఆర్థికశక్తి ఇచ్చిండు కాబట్టి మా రైతులను మేమేకాపాడుకుంటాం. వంద శాతం మేమే ఆదుకుంటాం. కేంద్ర ప్రభుత్వం ఇచ్చే మహాద్భాగ్యం.. మొక్కజొన్నకు అయితే ఎకరానికి రూ.3,333 ప్రకటించారు. వరి చేళ్లకు 5400, మామిడి తోటలకు 7200 ఇస్తామని స్కీంలో ఉంది. ఇది ఏ మూలకు సరిపోదు. కాబట్టి రైతులను మేమే ఆదుకుంటాం. అని సీఎం కేసీఆర్ తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం ఉచిత కరెంట్, ఉచిత నీళ్లు, వాటర్ సెస్ బకాయి రద్దు చేసి రైతులను ఆదుకుంటే వ్యవసాయం బాగుపడుతుంది. ఆ స్థితిని దెబ్బతీయనివ్వకూడదు కాబట్టి ఈ రంగాన్ని నిర్వీర్యం కానివ్వం. ప్రకృతి వైపరీత్యాలు వచ్చినప్పుడు నిరాశపడొద్దు. ప్రభుత్వం పూర్తి అండగా ఉంటుంది. దీన్ని నష్టపరిహారం అంటారు. కానీ వీటిని సహాయ పునరావాస చర్యలు అని అంటారు. నష్టపరిహారం అనేది ప్రపంచంలో ఎవరూ ఇయ్యలేరు. రైతులు మళ్లీ పుంజుకుని, వ్యవసాయం చేసేందుకు వీలుగా సహాయసహకారాలు అందించాలి. అందుకే ఎకరానికి 10వేలు ఇండియాలో తొలిసారిగా ప్రకటిస్తున్నా. వెంటనే వీటిని అందజేస్తారు. స్థానిక మంత్రి, ప్రజాప్రతినిధుల విజ్ఞప్తి మేరకు కౌలు రైతులను కూడా ఆదుకుంటాం. ఇచ్చే డబ్బు నేరుగా రైతులకు ఇవ్వకుండా.. వాళ్లను పిలిపించి కౌలు రైతులను కూడా ఆదుకునేలా ఆదేశాలిస్తాం. ఎట్టి పరిస్థితుల్లో నిరాశపడొద్దు. జరిగిన నష్టానికి ఏ మాత్రం చింతించకుండా.. భవిష్యత్తులో ఉన్నతమైన పంటలను పండించే ఆలోచనతో పోవాలి. ఎట్టిపరిస్థితుల్లో ధైర్యాన్ని వీడొద్దు. అని రైతుల్లో భరోసా నింపారు. తొలుత ఖమ్మం జిల్లా బోనకల్ మండలం రావినూతలకు సీఎం కేసీఆర్ చేరుకున్నారు. ముందుగా అకాల వర్షాలకు దెబ్బతిన్న పంటలను హెలికాప్టర్ నుంచే పరిశీలించారు. అనంతరం గార్లపాడు మార్గంలో నేలకొరిగిన మొక్కజొన్న పంటను పరిశీలించారు. రావినూతల శివారులోని మొక్కజొన్న రైతులతో పంట నష్టంపై ఆరా తీశారు. ఎన్ని ఎకరాల్లో పంట వేశారు..ఎంత పెట్టుబడి పెట్టారనే వివరాలు అడగి తెలుసుకున్నారు. సీఎం వెంట



మంత్రులు నిరంజన్ రెడ్డి, పువ్వాడ అజయ్ కుమార్, ఎంపీ నామా నాగేశ్వరరావు, సీపీఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని, రైతుబంధు అధ్యక్షుడు పల్లా రాజేశ్వర్ రెడ్డి ఉన్నారు. ఖమ్మం జిల్లా బోనకల్ మండలం రావినూతలకు సీఎం కేసీఆర్ చేరుకున్నారు. ముందుగా అకాల వర్షాలకు దెబ్బతిన్న పంటలను హెలికాప్టర్ నుంచే పరిశీలించారు. అనంతరం రావినూతల పంట పొలాల్లో దిగి పంట నష్టం గురించి అధికారులు, రైతులను అడిగి తెలుసుకున్నారు. ఖమ్మం జిల్లాలో పర్యటన అనంతరం మహబూబాబాద్ జిల్లాకు సీఎం కేసీఆర్ వెళ్లనున్నారు. మహబూబాబాద్ జిల్లా పెద్దవంగర మండలం రెడ్డికుంటతండాకు చేరుకుని దెబ్బతిన్న పంటలను సీఎం కేసీఆర్ పరిశీలిస్తారు. రెడ్డికుంట తండా నుంచి వరంగల్ జిల్లా దుగ్గొండి మండలం అడవి రంగాపురం వెల్లి అక్కడి పరిసర గ్రామాల్లో వడగండ్ల వానతో దెబ్బ తిన్న పంటలను పరిశీలిస్తారు. అనంతరం కరీంనగర్ జిల్లా రామడుగు మండలం లక్ష్మీపురం గ్రామంలో దెబ్బతిన్న పంటలను పరిశీలించి హైదరాబాద్‌కు తిరుగు ప్రయాణం అవుతారు.



## పేపర్ లీకేజ్ కేసులో
# ఇంటిదొంగలు

(మొదటి పేజీ తరువాయి) అధికారులు అరెస్ట్ చేశారు. ఈ ముగ్గురు నిందితులు సైతం గ్రూప్ 1 ఎగ్జామ్ రాసి 100కి పైగా మార్కులు పొందినట్లు విచారణలో సిట్ అధికారులు గుర్తించారు. పేపర్ లీకేజ్ ద్వారానే ఈ ముగ్గురు ఎగ్జామ్ రాశారని పోలీసులు చెబుతున్నారు. 26 మంది గ్రూప్ 1 ప్రిలిమ్స్ రాయగా.. వారిలో 8 మంది క్వాలిఫై అయ్యారని గుర్తించారు. పని చేస్తున్న 30 మందికి ఇప్పటికే సిట్ అధికారులు నోటీసులు ఇచ్చారు. అనుమానితులందరినీ విచారించి.. వారి పాత్రపైనా ఆరా తీయనున్నారు. మార్చి 23వ తేదీన మరోసారి సిట్ విచారణకు కాన్ఫిడెన్షియల్ సెక్షన్ ఆఫీసర్ శంకరలక్ష్మి హాజరు కానున్నారు. మరోవైపు.. 9 మంది నిందితులకు మార్చి 23వ తేదీతో కస్టడీ విచారణ ముగియనుంది. మరోసారి కస్టడీకి తీసుకోవడానికి కోర్టులో సిట్ అధికారులు పిటిషన్ వేయనున్నారు. మరోవైపు మార్చి 23న సిట్ ముందు హాజరై ఆధారాలు సమర్పించాలని ఇప్పటికే పీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డికి సిట్ నోటీసులు ఇచ్చిన విషయం తెలిసిందే.గ్రూప్ 1 రాసిన వారిలో 20 మంది టీఎస్పీఎస్సీలో వివిధ భాగాల్లో పనిచేస్తున్నారు. దీంతో సిట్ అధికారులు టీఎస్పీఎస్సీలో పని చేస్తున్న రాజశేఖర్ రెడ్డితో సహా 42 మందికి నోటీసులు ఇచ్చారు. ఈ కేసులో ముగ్గురు నిందితులను ఎఫ్ఐఆర్ జాబితాలో చేర్చారు. దీంతో నిందితుల సంఖ్య మొత్తం 12కు చేరుకుంది. కాగా టీఎస్పీఎస్సీలో సిస్టం ఆపరేటర్‌గా పనిచేస్తున్న ఓ వ్యక్తికి 120 మార్కులు వచ్చాయి. ఇప్పటికే మరో ముగ్గురిని సిట్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. గ్రూప్ 1 రాసి టాప్ మార్కులు సాధించిన రమేష్, షమీమ్, సురేష్‌లను అదుపులోకి తీసుకున్నారు. రమేష్ టీఎస్పీఎస్సీ ఔట్ సోర్సింగ్ ఉద్యోగి, షమీమ్ శాశ్వత ఉద్యోగి, సురేష్ గతంలో టీఎస్పీఎస్సీ టెక్నికల్ సెక్షన్‌లో ఔట్ సోర్సింగ్ ఉద్యోగిగా పనిచేసి బయటకు వెళ్లాడు. మరోవైపు ఈ కేసుకు సంబంధించి ప్రవీణ్, రాజ్ శేఖర్ పెన్ డ్రైవ్‌లను అధికారులు సీజ్ చేశారు. పెన్ డ్రైవ్‌లకు కూడా ప్రవీణ్, రాజ్ శేఖర్ పాస్‌వర్డ్ పెట్టారు. రూ. 14 లక్షల నగదు ఆర్థిక లావాదేవీలపై సిట్ ఆధారాలను సేకరించింది. ప్రశ్నపత్రాలు ఇచ్చిన రేణుకకు నిలేశ్, గోపాల్ ద్వారా రూ.14 లక్షల నగదు అందినట్లు ఆధారాలను సిట్ సేకరించింది. రాజశేఖర్ కాంటాక్ట్స్, వాట్స్ అప్ చాటింగ్ వివరాలను సిట్ అధికారులు సేకరించారు.

## రాహుల్‌కు రెండేళ్ల జైలు - వెంటనే బెయిలు

(మొదటి పేజీ తరువాయి)ఈ కేసులో రాహుల్ గాంధీని దోషిగా తేల్చిన న్యాయస్థానం.. రెండేండ్లు జైలు శిక్ష విధించింది. మోదీ ఇంటి పేరును ఉద్దేశించి కర్ణాటకలో 2019 లోక్‌సభ ఎన్నికల ప్రచారం సందర్భంగా రాహుల్ తీవ్ర విమర్శలు చేశారు. దొంగలందరి ఇంటిపేరు మోదీయే ఎందుకంటూ..? ఆయన ప్రశ్నించారు. దీనిపై గుజరాత్ బీజేపీ నేతలు కోర్టుకు వెళ్లారు. రాహుల్‌పై పరువునష్టం కేసు వేశారు. ఈ కేసులో నేడు విచారణ జరిపిన సూరత్ కోర్టు రాహుల్‌ను దోషిగా తేల్చింది. ఈ మేరకు రాహుల్‌కు రెండేండ్ల జైలు శిక్ష విధించింది. ప్రధాని మోడీ ఇంటిపేరుపై వివాదాస్పద వ్యాఖ్యలు చేసిన కేసులో కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీకి సూరత్ కోర్టు రెండేళ్ల జైలు శిక్ష విధించింది. ఈ విషయంపై ఆయన మొదటిసారి స్పందించారు. తన మతమనేది సత్యం, అహింసపై ఆధారపడిందని, సత్యమే తన దేవుడని, అహింసే దానిని పొందే సాధనమనే మహాత్మా గాంధీ కోట్ ను రాహుల్ గాంధీ ట్వీట్ చేశారు. 2019లో కర్ణాటక ఎన్నికల ప్రచారంలో భాగంగా రాహుల్ గాంధీ, ప్రధాని ఇంటి పేరుపై తీవ్ర కామెంట్లు చేశారు. దేశంలోని దొంగలందరి ఇంటి పేర్లు మోడీ అనే ఎందుకు ఉంటాయంటూ ఆయన అప్పట్లో అన్నారు. ఈ వ్యాఖ్యలపై బీజేపీ ఎమ్మెల్యే, గుజరాత్ మాజీ మంత్రి పూర్ణేష్ మోడీ రాహుల్ గాంధీపై పరువునష్టం కేసు వేశారు. ఈ కేసుపై విచారణ చేపట్టిన సూరత్ కోర్టు.. తాజాగా ఆయనకు రెండేళ్ల జైలు శిక్ష విధించింది. ఆ వెంటన్ 30 రోజుల బెయిల్ ను మంజూరు చేసింది.

## సిట్ కార్యాలయానికి రేవంత్ రాక

(మొదటి పేజీ తరువాయి) యారెడ్డిని అదుపులోకి తీసుకున్నారు. బారికేడ్లను తోసేసి సిట్ ఆఫీస్ వైపునకు వెళ్తున్న కాంగ్రెస్ కార్య కర్తలను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. పేపర్ లీకేజీపై రేవంత్ రెడ్డి ఆరోపణలు చేయడంతో ఆయనకు సిట్ అధికారులు నోటీసులు జారీ చేసిన విషయం తెలిసిందే. ఈక్రమంలో మార్చి 23వ తేదీన సిట్ ఎదుట హాజరై.. ÷ూఖాఅ పేపర్ లీకేజీపై పలు ఆధారాలను రేవంత్ రెడ్డి అందించనున్నారు. హిమాయత్ నగర్ సిట్ ఆఫీస్ దగ్గర పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ క్రమంలో ముందస్తుగా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలను అదుపులోకి తీసుకున్నారు. ఇప్పటికే లింగోజిగూడ కార్పొరేటర్, జీహెచ్ఎంసీ ఫ్లోర్ లీడర్ దర్పల్లి రాజశేఖర్ రెడ్డిని చైతన్యపురి పోలీసులు ముందస్తు అరెస్ట్ చేసి, స్టేషన్‌కు తరలించారు. పేపర్ లీకేజీలో ప్రభుత్వ పెద్దలు, అధికారుల పాత్రపై విచారణ చేయకుండా... ప్రతిపక్ష పార్టీ నాయకులను విచారణ కు పిలవడం ఏంటని దర్పల్లి రాజశేఖర్ రెడ్డి ప్రశ్నించారు. ఇటీవలే మంత్రి కేటీఆర్ పీఏ తిరుపతి పాత్ర ఉందని రేవంత్ వ్యాఖ్యలు చేశారు. దానికి సంబంధించిన వివరాలు అందచేయాలంటూ రేవంత్ రెడ్డికి అధికారులు నోటీసులు జారీ చేశారు. ఒకే మండలంలో వందమందికి ర్యాంకులు వచ్చాయంటూ రేవంత్ రెడ్డి ఆరోపణలు చేశారు. దీంతో రేవంత్ వద్ద ఉన్న వివరాలతో సహా ఆధారాలు అందజేయాలని సిట్ ఏసీపీ ఈ మేరకు నోటీసులు జారీ చేశారు.

### చంచల్‌గూడ జైలుకు

# తీన్మార్ మల్లన్న

(మొదటి పేజీ తరువాయి) జెలుకు తరలించాలని, అక్కడ ఆయనకు ప్రమాదం ఉందని గవర్నర్‌కు మమత ఫిర్యాదు చేశఆరు. పోలీసులపై తమకు నమ్మకం లేదన్న ఆమె.. మల్లన్నపై పెట్టిన కేసులపై సీబీఐతో విచారణ జరిపించాలని కోరినట్టు స్పష్టం చేశారు. తన కొడుకుపై అన్యాయంగా పోలీసులు కేసులు పెట్టి జైలుకు పంపించారని తీన్మార్ మల్లన్న తల్లి ఆరోపించారు. చర్లపల్లి జైలులో మల్లన్నకు ప్రాణహాని ఉందని, అక్కడ ప్రభుత్వానికి అనుకూలంగా పనిచేసే వారు ఉన్నారని, ఇబ్బందులకు గురిచేస్తారని చెప్పారు. జైళ్లో మల్లన్నకు ఏమైనా ఈ రాష్ట్ర ప్రభుత్వాదే బాధ్యత అని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. మల్లన్న అక్రమ అరెస్టులపై గవర్నర్‌కి మెమోరాండం ఇచ్చామని స్పష్టం చేశారు. ఈ విషయంపై గవర్నర్ సానుకూలంగా స్పందించారని తీన్మార్ మల్లన్న తల్లి చెప్పారు. రాష్ట్రంలో ప్రజల కోసం కొట్లాడే మీడియా సంస్థలపై దాడులు జరుగుతున్నాయని గవర్నర్ కి తెలియజేశామన్నారు. మల్లన్న అరెస్టు రిమాండ్ పై విచారణకు హైకోర్టులో పిల్ దాఖలు చేశామని తెలియజేశారు. కింది కోర్టులో బెయిల్ పిటిషన్ సైతం దాఖలు చేశామన్న ఆమె.. మల్లన్నను విడుదల చేసే వరకు తమ పోరాటం ఆగదని ఓయూ జేఏసీ నాయకులు స్పష్టం చేశారు. తీన్మార్ మల్లన్నను మంగళవారం రోజు పోలీసులు మరోసారి అదుపులోకి తీసుకున్నారు. రాత్రి 9 గంటల సమయంలో 20 మంది పోలీసులు ఫిర్జాదిగుడాలోని మల్లన్న ఆఫీస్ లో సోదాలు చేశారు. అంతకుముందు రెండు రోజుల క్రితమే తీన్మార్ మల్లన్న కార్యాలయంపై కొందరు వ్యక్తులు దాడి చేసి.. విధ్వంసం సృష్టించగా.. ఆయన్ను అరెస్టు చేయడంపై తీవ్ర ఆందోళన నెలకొంది. దాడి ఘటనపై మేడిపల్లి పోలీసులకు తీన్మార్ మల్లన్న ఫిర్యాదు చేశారు. తాను బయటకు వెళ్లిన సమయంలో వచ్చి తన కార్యాలయంపై దాడి చేశారని మల్లన్న తెలిపారు. గతంలో సైతం క్యూ న్యూస్ ఆఫీసుపై దాడులు చేసిన వారిని ఇప్పటికీ ఒక్కర్ని కూడా పోలీసులు పట్టుకోలేదని తీన్మార్ మల్లన్న తెలిపారు. చాలాసార్లు క్యూ న్యూస్ కార్యాలయంపై దాడి జరిగినా.. వార్తలు ఆగలేదన్నారు.

# కవిత పిటిషన్‌పై విచారణ వాయిదా

(మొదటి పేజీ తరువాయి) సుప్రీంకోర్టు కాజ్ లిస్ట్‌లో కవిత పిటిషన్ ఉంది. మహిళల విచారణపై ఈడీకి తగిన మార్గదర్శకాలు ఇవ్వాలంటూ సుప్రీంలో కవిత పిటీషన్ దాఖలు చేశారు. కవిత పిటీషన్‌పై న్యాయమూర్తులు అజయ్ రస్తోగి, బేలా త్రివేదీల ధర్మాసనం విచారణ జరపనుంది. కవిత పిటిషన్‌పై ఈనెల 24వ తేదీనే విచారిస్తామంటూ మొదట తెలిపిన సిజెఐ ధర్మాసనం ఆ తర్వాత 27వ తేదీకి మార్చింది. వాస్తవానికి కవితను ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరక్టరేట్ అధికారులు మూడుసార్లు ప్రశ్నించారు. ఈ నెల 11, 20, 21 తేదీల్లో ఆమె మూడుసార్లు ఈడీ ఎదుట హాజరయ్యారు. తన వద్ద ఉన్న 10 ఫోన్లను ఈడీ అధికారులకు అప్పగించారు. కీలక పత్రాలు కూడా సమర్పించారు. కవిత ఈడీ ఎదుట హాజరైన ప్రతిసారీ ఆమెను అరెస్ట్ చేస్తారనే ప్రచారం జరిగింది. అయితే ఈడీ అధికారులు ఆమెను అరెస్ట్ చేయలేదు. కేవలం ప్రశ్నించి వివరాలు రాబట్టుకున్నారు. కవిత పిటిషన్‌పై సుప్రీం సడన్ డెసిషన్‌తో బీఆర్ఎస్‌లో మళ్లీ టెన్షన్ మొదలైంది. సుప్రీంలో కవిత పిటిషన్ విచారణకు మరో మూడు రోజుల గడువు పెరగడంతో ఈలోగా ఈడీ మరోసారి నోటీసులు జారీ చేయవచ్చనే ప్రచారం జరుగుతోంది. ఈడీ తదుపరి నోటీసులు వస్తే కవిత అరెస్ట్ గ్యారంటీ అనే ప్రచారం జరుగుతోంది. దీంతో బీఆర్ఎస్ శ్రేణుల్లో ఆందోళన వ్యక్తం అవుతోంది. ఢిల్లీలో రెండు రోజుల ఈడీ విచారణను ఎదుర్కొన్న బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ప్రత్యేక విమానంలో హైదరాబాద్‌కు చేరుకుని బేగంపేట విమానాశ్రయం నుంచి నేరుగా ప్రగతిభవన్‌కు వెళ్లి తండ్రి, సీఎం కేసీఆర్‌తో భేటీ అయ్యారు. మూడు రోజులుగా ఢిల్లీలో జరిగిన పరిణామాలను, ఈడీ విచారణ అంశాలపై కేసీఆర్ ఆరా తీసినట్లు తెలుస్తోంది. ఈనెల 24న సుప్రీంకోర్టులో వాదనలు ఎలా ఉండాలనే దానిపైనా చర్చించినట్లు సమాచారం. ఈడీ విచారణ గురించి, తనను ప్రశ్నించిన అంశాలను, విచారించిన తీరును కేసీఆర్‌కు కవిత వివరించినట్లు తెలిసింది. బీజేపీని రాజకీయంగా.. కేంద్ర దర్యాప్తు సంస్థలను న్యాయపరంగా.. ఎలా ఎదుర్కొందామన్నదానిపై సీఎం సమాలోచనలు చేసినట్లు తెలుస్తోంది. ఇందుకుగాను ఎటువంటి వ్యూహాలను అనుసరించాలన్నదానిపై ఆయన పలు సూచనలు చేసినట్లు సమాచారం. సీఎంతో భేటీలో.. కవితతోపాటు మంత్రులు కేటీఆర్, హరీశ్‌రావు మరికొందరు పార్టీ నేతలున్నట్లు సమాచారం. ప్రగతి భవన్‌లో భేటీ నేపథ్యంలో చాలాసేపు అక్కడే గడిపిన కవిత.. ఆ తర్వాత హైదరాబాద్‌లోని తన నివాసానికి చేరుకుని కుటుంబ సభ్యుల మధ్య ఉగాది పండుగను జరుపుకొన్నారు. ఈ సందర్భంగా ఇంట్లోనే ఆమె పూజా కార్యక్రమాలు నిర్వహించారు.


### కోట్లమంది భారతీయుల వ్యక్తిగత

# డేటా చోరీ

(మొదటి పేజీ తరువాయి) బ్యాంకు అకౌంట్‌లకు సంబంధించిన పూర్తి డేటాను ఈ ముఠా దొంగిలించిందని, పలు ఆన్ లైన్ వెబ్ సైట్ల నుంచి డేటాను చోరీ చేస్తున్నట్లు తమ దర్యాప్తులో తేలింద న్నారు. దేశ వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ ఉద్యోగుల డేటాతో పాటు పలు బ్యాంక్‌ల క్రెడిట్ కార్డుల డేటా, పాన్ కార్డ్, పాలసీ బజార్ వంటి పేరున్న ఆర్గనైజేషన్ల నుంచి డేటాను చోరీ చేశారని స్టీఫెన్ రవీంద్ర తెలిపారు. మొత్తం చోరీ చేసిన డేటాను ఈ ముఠా అధిక మొత్తంలో డబ్బుకు అమ్ముకుంటోందన్నారు. దేశ వ్యాప్తంగా చోరీకి పాల్పడ్డ నిందితులను గుర్తించామన్నారు. సైబరాబాద్ పరిధిలో ఆరుగురు సభ్యుల ముఠాను అరెస్టు చేసినట్లు చెప్పారు. ప్రముఖంగా నాగపూర్, ఢిల్లీ, ముంబైకి చెందిన ముఠాగా గుర్తించామన్నారు. ఇకపోతే చోరీ కేసు సిట్‌కు బదిలీ చేస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఈ కేసును ఛేధించేందుకు ఐపీఎస్ అధికారితో సిట్ ప్రత్యేక బృందం ఏర్పాటు చేశారు. కేసులో కీలకంగా ఉన్న జస్ట్ డయల్‌కు నోటీసులు ఇచ్చి విచారిస్తామని, బ్యాంక్ ఆఫ్ బరోడా , ఎస్‌బీఐ డేటా దొరికిందని సీపీ స్టీఫెన్ రవీంద్ర తెలిపారు. పలు ఆన్‌లైన్ వెబ్‌సైట్ల నుంచి డేటా చోరీ చేస్తున్నట్లు గుర్తించామన్నారు. కొంతమంది ఉద్యోగుల నుంచే వ్యక్తిగత డేటా లీక్ అవుతోందని తెలిపారు. నాగ్‌పూర్, ఢిల్లీ, ముంబైకి చెందిన ముఠాగా గుర్తించామని, స్టీఫెన్ రవీంద్ర తెలిపారు. 16.8 కోట్ల మంది దేశ పౌరుల డేటా చోరీకి గురైందని సీపీ స్టీఫెన్ రవీంద్ర తెలిపారు. డిఫెన్స్, ఆర్మీ ఉద్యోగులకు చెందిన సెన్సిటీవ్ డేటాను సయితం అమ్మకానికి పెట్టారన్నారు. ఈ డేటా అంతా సైబర్ నేరగాళ్లకు అమ్ముతున్నారని స్టీఫెన్ రవీంద్ర వెల్లడించారు. నిందితులు పబ్లిక్ కు ఫోన్ చేసి.. బిల్ పే చేయలేదని, అప్ డేట్ చేయాలని ఫోన్లు, మెసేజ్ లు చేస్తుంటారని గుర్తించారు. దేశవ్యాప్తంగా ఇప్పటివరకూ 16 కోట్ల మంది వ్యక్తిగత డేటాను చోరీ చేసినట్లు కనుగొన్నారు. దీంట్లో ప్రముఖంగా ఉమెన్ డేటా కూడా చోరీకి గురైందని గుర్తించారు. వివిధ కంపెనీలు, బ్యాంకుల్లో ఇన్సూరెన్స్, లోన్ల కోసం అప్లై చేసుకున్న దాదాపు 4 లక్షల మంది డేటా చోరీకి గురైందని సైబరాబాద్ సీపీ స్టీఫెన్ రవీంద్ర వెల్లడించారు. అంతేకాదు.. డిఫెన్స్, ఆర్మీ ఉద్యోగుల సెన్సిటివ్ డేటా సైతం చోరీకి గురైందని తేల్చారు. ఫేస్ బుక్, ట్విట్టర్ వాడే7 లక్షల మంది వ్యక్తిగత డేటా, వారి ఐడీలు, పాస్ వర్డులను సైబర్ నేరగాళ్లు చోరీ చేసినట్లు గుర్తించారు. దేశంలోని 16 కోట్ల 80 లక్షల మంది డేటాను సైబర్ నేరగాళ్లకు నిందితులు అమ్మకానికి పెట్టారని గుర్తించారు. ఎస్బీఐ, బ్యాంకు ఆఫ్ బరోడా బ్యాంకులకు చెందిన డేటా కూడా చోరీకి గురైనట్లు గుర్తించారు. అంతేకాదు.. ఐటీ ఉద్యోగుల డేటాను కూడా చోరీ చేశారు. ఈ కేసులో మొత్తం 9 మందిని అరెస్ట్ చేశారు.

# ఉద్యోగ ప్రక్రియ ఆపేయాలన్న కుట్ర

**రేవంత్, బండిలకు కెటిఆర్ లీగల్ నోటీసులు**



LEGAL NOTICE
(Through RPAD/SPAD)

To,

Mr. Bandi Sanjay Kumar,
S/o. B. Narsayya, Aged about 51 years,
Occ: Serving as State President, BJP,
Having office at, Dr. S.P. Mookerjee Bhawan,
Opp: Exhibition Ground, Nampally, Hyderabad – 500001, Tela

Sub: Legal Notice issued on behalf of K.T. Rama R
Slander and defamation Reg:




**హైదరాబాద్, మార్చి 23 (సమసమాజం):** సర్వీస్ కమిషన్ పేపర్ల లీకేజీలో తెలంగాణ కాంగ్రెస్ అధ్యక్షుడు, ఎంపీ రేవంత్‌రెడ్డి , తెలంగాణ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు, ఎంపీ బండి సంజయ్‌లకు కేటీఆర్ లీగల్ నోటీసులు పంపించారు. ఉద్యోగాల జాతరకు పాతరేయాలన్న విపక్షాల కుట్రలు సాగనివ్వబోమని మంత్రి కేటీఆర్ హెచ్చరించారు. ఒక్క దురదృష్టకర సంఘటనను బూచిగా చూపి మొత్తం నియామకాల ప్రక్రియను ఆపేయాలన్నదే బీజేపీ, కాంగ్రెస్ కుతంత్రమని మండిపడ్డారు. పబ్లిక్ సర్వీస్ కమిషన్ వేరు ప్రభుత్వం వేరు అన్న ఇంగిత జ్ఞానం లేని అజ్ఞానులు అంటూ రేవంత్ రెడ్డి, బండి సంజయ్‌ను ఉద్దేశిస్తూ కేటీఆర్ విమర్శించారు. వెకిలి మకిలి ఆరోపణలతో బట్టగాల్చి మీదేసే చిల్లర ప్రయత్నాలను సహించేది లేదని, మతిలేని మాటలు మాట్లాడుతున్న పిచ్చి నేతల రాజకీయ ఉచ్చులో యువత చిక్కుకోవద్దని కేటీఆర్ సూచించారు. ఉద్యోగాల ప్రిపరేషన్‌ను కొనసాగించాలని యువతకు మంత్రి కేటీఆర్ విజ్ఞప్తి చేశారు. టీఎస్పీఎస్సీ పేపర్ లీకేజీపై విచారణను సిట్ అధికారులు వేగవంతం చేశారు. పేపర్ లీకేజీ వ్యవహారంపై తెలంగాణ కాంగ్రెస్ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి ఎలాంటి ఆధారాలు సమర్పించలేదని సిట్ తెలిపింది. ఒకే మండలంలో వంద మందికి 100 మార్కులు వచ్చినట్లు రేవంత్‌రెడ్డి ఆరోపించారు. ఆయన ఆరోపణలపై రేవంత్ ఆధారాలు సమర్పించలేదని సిట్ అధికారులు పేర్కొన్నారు. నిరాధారమైన ఆరోపణలు చేసిన నేపథ్యంలో రేవంత్‌రెడ్డిపై చర్యలు తీసుకునేందుకు ప్రత్యేక దర్యాప్తు సంస్థ సిద్ధపడుతోంది. న్యాయపరమైన సలహాలు తీసుకొని రేవంత్‌పై చర్యలు తీసుకుంటామని సిట్ అధికారులు స్పష్టం చేస్తున్నారు.

# పరీక్ష రాస్తుండగా గుండపోటు

### సిపిఆర్ చేసి కాపాడిన 108 సిబ్బంది

**మహబూబ్‌నగర్, మార్చి 23 (సమ సమాజం):** పరీక్ష రాస్తుండగా ఓ విద్యార్థిని గుండెపోటు రావడంతో సమయానికి సీపీఆర్ చేయడంతో విద్యార్థిని ప్రాణాలతో బయటపడింది. ఈసంఘటన మహబూబ్ నగర్ జిల్లాలో చోటుచేసుకుంది. తెలంగాణలో ఇంటర్ పరీక్షలు జరుగుతున్నాయి. మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గురువారం పరీక్ష రాస్తున్న సమయంలో బిందు అనే ఇంటర్ విద్యార్థిని తీవ్ర అస్వస్థతకు గురైంది. దీంతో పరీక్ష కేంద్రంలోని పీఆర్డీవో వెంకటేశ్వర్లు వెంటనే 108కు ఫోన్ చేశారు. క్షణాల్లోనే పరీక్ష కేంద్రానికి చేరుకున్న 108 సిబ్బంది సీపీఆర్ చేసి విద్యార్థిని ప్రాణాలను కాపాడారు. ప్రస్తుతం విద్యార్థిని ఆరోగ్యం నిలకడగా ఉన్నట్లు సమాచారం. ఈ ఘటనకు సంబంధించి మరింత సమాచారం తెలియాల్సి ఉంది. ఈ మధ్యకాలంలో అన్ని వయసుల వారికి గుండెపోటు వస్తోంది. టీనేజ్ పిల్లలకు కూడా హార్ట్ అటాక్ రావడం ఆందోళన కలిగిస్తోంది. అప్పటిదాకా ఉల్లాసంగా ఉన్న వాళ్లు కూడా ఉన్నట్టుండి కుప్పకూలిపోతున్నారు. ఆసుపత్రులకు తీసుకెళ్లే లోపే చనిపోతున్నారు. ఎవరైనా గమనించి వెంటనే సీపీఆర్ చేస్తే ప్రాణాలతో బయటపడుతున్నారు. ఈ నేపథ్యంలోనే సీపీఆర్ పై అవగాహన పెంచుకోవలని ప్రభుత్వాలు సూచిస్తున్నాయి.

# వెబ్‌సైట్‌లో పదోతరగతి హాల్‌టిక్కెట్లు

### 24వ తేదీ నుంచి అందుబాటులో హాల్‌టికెట్లు

**హైదరాబాద్, మార్చి 23 (సమ సమాజం):** పదో తరగతి పరీక్షల హాల్ టికెట్లను తెలంగాణ బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ విడుదల చేసింది. విద్యార్థులకు ఈ నెల 24వ తేదీ నుంచి హాల్‌టికెట్లు అందుబాటులో ఉంటాయని.. డౌన్‌లోడ్ చేసుకోవాలని సూచించింది. మార్చి 24వ తేదీ ఉదయం నుంచి వెబ్ సైట్ లో హాల్ టికెట్లు అందుబాటులో ఉంటాయని వెల్లడించింది. అటు హాల్ టికెట్లపై ప్రధానోపాధ్యాయుని సంతకం లేకున్నా పరీక్షలకు అనుమతిస్తామని బోర్డు ప్రకటించింది. పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులు ఒక రోజు ముందే తమ పరీక్షా కేంద్రానికి వెళ్లి అడ్రస్ సరి చూసుకోవాలని సూచించింది. మరిన్ని వివరాలకు కంట్రోల్ రూమ్ నెంబర్ 9030282993కు ఫోన్ చేయాలని కోరింది. ఏప్రిల్ 3న పదో తరగతి పరీక్షలు ప్రారంభం కానున్నాయి. ఏప్రిల్ 11తో ప్రధాన పరీక్షలు, 13న ఒకేషనల్ పరీక్షలు ముగియనున్నాయి. ఏప్రిల్ 3న ఫస్ట్ లాంగ్వేజ్, 4న సెకండ్ లాంగ్వేజ్, 6న ఇంగ్లిష్, 8న మ్యాథ్స్, 10న సైన్స్ (ఫిజిక్స్, బయాలజీ), 11న సోషల్ స్టడీస్, 12న ఓరియంటెల్ పేపర్-1, ఒకేషనల్ కోర్సులు, 13 ఓరియంటెల్ పేపర్-2 పరీక్షలు జరుగనున్నాయి. ఈ పరీక్షలు ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు నిర్వహిస్తారు. అయితే సైన్స్ పరీక్షను మాత్రం ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం 12.50 వరకు, ఒకేషనల్ కోర్సుకు ఉదయం 9.30 నుంచి 11.30 గంటల వరకు పరీక్ష జరుగుతాయి. ఈ సారి పదో తరగతి పరీక్షల్లో భాగంగా మల్టీపుల్ చాయిస్ ప్రశ్నాపత్రం రాసేందుకు కేవలం 15 నిమిషాల సమయం మాత్రమే ఇవ్వనున్నారు. గతంలో బిట్ పేపర్‌కు 30 నిమిషాల సమయం ఇచ్చేవారు. ప్రస్తుతం దాన్ని 15 నిమిషాలకు కుదించారు. పరీక్ష ఆఖర్లో మల్టీపుల్ చాయిస్ ప్రశ్నల పత్రాన్ని ఇవ్వనున్నట్లు అధికారులు తెలిపారు. విద్యార్థులు చివరి15 నిమిషాల్లోనే దానికి సమాధానాలు రాయాలని సూచించారు. 15 నిమిషాల్లోనే విద్యార్థులు 10 మల్టీపుల్ చాయిస్ ప్రశ్నలకు సమాధానాలు రాయాల్సి ఉంటుంది.

## ముందస్తు అరెస్టులతో కాంగ్రెస్ నాయకులను ఆపలేరు

### మున్సిపల్ అధ్యక్షుడు ఆకుల ఆనంద్




**రంగారెడ్డి, మార్చి 23 (సమ సమాజం):** ఇబ్రహీంపట్నం కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ అధ్యక్షులు ఆకుల ఆనంద్ ని ముందస్తు అరెస్ట్ చేశారు ఇబ్రహీంపట్నం పోలీసులు టీఎస్పీఎస్సీ పేపర్ లీకేజీ వ్యవహారంలో ప్రశ్నించిన రేవంత్ రెడ్డి ని సిట్ విచారణకు పిలవడం పట్ల అధిష్టానం ఈరోజు సిట్ ఆఫీస్ ముట్టడికి పిలుపునివ్వడం జరిగింది. అందులో భాగంగా ఇబ్రహీంపట్నం మున్సిపల్ అధ్యక్షులు ఆకుల ఆనంద్ కుమార్, కౌన్సిలర్ మోహన్ నాయక్, పంది శంకరయ్య, ఉపాధ్యక్షులు పంది యాదయ్య, సొప్పరి రవికుమార్, దొంతరమోని రాజు, జమాల్పూర్ శ్యామ్, ముత్యాల సంతోష్ కుమార్ కాసోజు శ్రీనివాస్ చారి, కిరణ్ లను ముందస్తు అరెస్టు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆకుల ఆనంద్ మాట్లాడుతూ, ఈ దృత రాష్ట్ర పాలనలో కొనసాగుతున్నటువంటి పోలీసు వ్యవస్థలో ఉన్నవాళ్లు కాంగ్రెస్ నాయకులని ముందస్తు అరెస్ట్ చేయడం తగదన్నారు. ఈ ప్రజా స్వామ్యంలో ప్రశ్నించే హక్కు లేదా అని, ముందస్తు అరెస్టు వల్ల మమ్మల్ని ఆపొచ్చు కానీ మా ఉద్యమాన్ని ఆపలేరని, ఎన్ని అరెస్టు లు, కేసులు పెట్టినా నిరంతరం పోరాటం చేసేదే కాంగ్రెస్ పార్టీ లక్షణం అని ఆకుల ఆనంద్ అన్నారు.

## ఫార్మాసిటీలో భూములు కోల్పోయిన మేడిపల్లి రైతులకు ప్లాట్ల పట్టాలు పంపిణీ

ఫార్మాసిటీ రైతులకు అండగా ఉంటాం

త్వరలో మహానగరిగా ఫార్మా చుట్టు పక్క గ్రామాలు

ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి



**రంగారెడ్డి, మార్చి 23 (సమ సమాజం):** ఇబ్రహీంపట్నం నియోజకవర్గ యాచారం మండలంలోని ఫార్మాసిటీలో అసైన్డ్ ,ఎంక్రోచ్ మెంట్ భూములు కోల్పోయిన మేడిపల్లి గ్రామ రైతులకు మీర్ ఖాన్ పేట్ దగ్గరలో లే అవుట్ చేసి స్థానిక ఎమ్మెల్యే మంచి రెడ్డి కిషన్ రెడ్డి ఆధ్వర్యంలో ఆర్డీవో వెంకటాచారి ఎమ్మార్వో సుచరిత మేడిపల్లి సర్పంచ్ చిగురింత శ్రీనివాస్ రెడ్డి లతో కలిసి ప్లాట్స్ పట్టాలు అందజేశారు. ఒక ఎకరాకు 121 గజాల చొప్పున్న ఎన్ని ఎకరాలు ఉంటే అన్ని గుంటలు పంపిణీ చేశారు. మొత్తం 612 ఎకరాల్లో లే అవుట్ చేసారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి మాట్లాడుతూ, అసైన్డ్, ఏంక్రోజ్ మెంట్ భూములకు ప్లాట్ల పట్టాల పంపిణీ చేస్తున్నామని, పట్టా ఉన్న భూములకు కూడా తొందరలోనే అందజేస్తామన్నారు. మొత్తం 612 ఎకరాల్లో 100,40 ఫీట్ల రోడ్, లైటింగ్, డ్రైనేజి, అన్ని రకాల సదుపయాలతో లే అవుట్ చేసి ప్లాట్స్ అందిస్తున్నామని, మేడిపల్లి గ్రామంలో ఎంత మందికి ఎన్ని ఎకరాలు పోతే ఒక ఎకరాకు 121 గజాల చొప్పున్న అన్ని ఎకరాలకు ఇస్తున్నామన్నారు. ఇప్పుడు ఆ ఫ్లాట్లకు మార్కెట్ విలువ బాగానే ఉందని, ఫార్మాసిటీ కి భూములు ఇచ్చే ముందు మాట ఇచ్చాం కాబట్టి ఇస్తున్నామన్నారు. 2436 అసైన్డ్ భూములకు, 2159 పట్టా భూముల, ఎకరాలకు ప్లాట్స్ పంపిణీ చేస్తాము. ఫార్మాసిటీ కంపెనీకి అనుమతులు కేంద్ర ప్రభుత్వమే ఇచ్చిందని రాష్ట్ర ప్రభుత్వం కాదని తెలిపారు. ఈ విషయంలో తెలంగాణ ప్రభుత్వాన్ని విమర్శించడం న్యాయం కాదన్నారు. ఫార్మాసిటీలో బఫర్ జోన్ భూములు పోకుండా ఎవరు నష్టపోకుండా చూస్తామన్నారు. ఇండస్ట్రీల కోసం అభ్యంతరం ఉంది. లే అవుట్స్ కు ఎలాంటి ఇబ్బంది లేదు. పుకార్లు నమ్మొద్దు. గ్రామలు ఎక్కడ పోవు ఇక్కడే ఉంటాయని, ఫార్మాసిటీ రైతులకు అండగా ఉండి ప్రజలకు ఎక్కడ నష్టం జరగకుండా చూస్తామని, భూములు కోల్పోయిన వారికి ధర లేనందున లే అవుట్ ఏర్పాటు చేసి ఇస్తున్నన్నామని, ఫార్మాసిటీ వల్ల వేలమందికి ఉపాధి ఉంటుందని, ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం చాలా గొప్పదన్నారు. మీకు ఇచ్చిన ప్లాట్స్ అమ్ముకోవద్దు. భవిష్యత్ లో మంచి ధరలు వస్తాయని పిఓటీ ల్యాండ్ కు పరిహారం అందించాలని, అధికారులతో మాట్లాడి పరిష్కరిస్తామన్నారు. ప్లాట్స్ నంబర్స్ వేసి, అందరి ముందు లాట్రీ పద్ధతితో నెంబర్లను ఏర్పాటు చేస్తామన్నారు. బ్లాక్ లు ఏర్పాటు చేసాం ఎంత మందికి ఎన్ని గుంటలు ఉన్నాయో అలా నిర్ణయించి బ్లాక్లో ఇస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి చిన్నోల జంగమ్మ ,పిఎసిఎస్ చైర్మన్ రాజేందర్‌రెడ్డి సర్పంచులు హబీబ్ , బండి మీది కృష్ణ ,ఉదయశ్రీ ఎంపీడీవో విజయలక్ష్మి,మార్కెట్ కమిటీ డైరెక్టర్లు తలారి మల్లేష్,ఆడాల గణేష్ పిఎసిఎస్ డైరెక్టర్ మక్కపల్లి స్వరూప బీఆర్ఎస్ మండల అధ్యక్ష కార్యదర్శులు కర్నాటి రమేష్ గౌడ్,పాశ్చ భాష నాయకులు బిళకంటి శేఖర్ రెడ్డి, మహమ్మద్ కాజు, ఆలంపల్లి కృష్ణ, బోడ కృష్ణ, దెంది సురేందర్ రెడ్డి,బోడ అబ్బయ్య,అచ్చున్న దానయ్య, కొండాపురం శ్రీశైలం ఫార్మా రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వాసుపత్రుల్లో పెరుగుతున్న డెలివరీలు

- నార్మల్ డెలివరీలకు వైద్యులు ప్రోత్సాహం ఇవ్వాలి
- లాప్రోస్కోపి ఎక్విప్‌మెంట్‌ను ప్రారంభించిన మంత్రి హరీష్ రావు

**సిద్దిపేట, మార్చి 23 (సమ సమాజం):** ప్రభుత్వాసుపత్రుల్లో సాధారణ ప్రసవాలు పెరుగుతున్నాయని మంత్రి హరీష్ రావు అన్నారు. 99.9శాతం డెలివరీలలో 66 శాతం ప్రభుత్వ ఆసుపత్రిలలో, 33శాతం ప్రైవేట్ ఆసుపత్రిలో డెలివరీలు జరుగుతున్నాయి. జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో లాప్రోస్కోపి ఎక్విప్‌మెంట్‌ను జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్, జెడ్పీ చైర్మన్ రోజా శర్మతోకలిసి మంత్రి హరీశ్‌రావు ప్రారంభించారు. అనంతరం హరీశ్ మీడియాతో మాట్లాడుతూ..రూ. 70 లక్షల విలువైన పరికరాలను సిద్దిపేట, గజ్వేల్, ఆసుపత్రికి ఈసీఐఎల్ కంపెనీ బృందం ఇచ్చినందుకు వారికి ధన్యవాదాలు. తెలిపారు. సర్జరీ చేయడానికి లాప్రోస్కోపి చాలా ఉపయోగపడుతుంది. జనరల్ సర్జరీ డిపార్ట్‌మెంట్‌కి ఈ పరికరాలు అందిస్తున్నాం. దీన్ని ప్రజలకు సేవలు అందించేందుకు వాడాలన్నారు. నార్మల్ డెలివరీల సంఖ్య పెంచేందుకు వ్యాక్యుం అసిస్టేడ్ డేవిసేస్ దోహదం చేస్తుంది. సురభి మెడికల్ కళాశాలలో వారం రోజుల ముందే సర్జరీలు చేస్తూ డెలివరీ చేయడం సరికాదు. ఐరన్ ట్యాబ్‌లెట్లు పేషంట్స్ సరిగ్గా వాడడం లేదు. వాటిపై దృష్టి సారించాలని వైద్య సిబ్బందికి సూచించారు. ఆసుపత్రిలో ఇన్‌ఫెక్షన్ సోకకుండా చర్యలు తీసుకోవాలి. ఆసుపత్రిలో ఇన్ పేషెంట్, అవుట్ పేషెంట్ వివరాలు అడిగి తెలుసుకున్నాక.. పేషెంట్లతో సెక్యూరిటీ గార్డు నుండి వైద్యుల వరకు నవ్వుతూ పలకరిస్తూ చికిత్స అందించాలని హరీశ్ సూచించారు.

# ఉద్యోగులను పరీక్షకు ఎలా అనుమతించారు

ఇద్దరే దోషులని కెటిఆర్ ఎలా చెబుతారు

పిఎ తిరుపతి,రాజశేఖర్‌లది ఒకే మండలం

లీకేజీపై మరోఆరు విమర్శలు గుప్పించిన రేవంత్



**హైదరాబాద్,మార్చి 23 (సమ సమాజం):** టీఎస్పీఎస్సీ పేపర్ లీక్ ఘటనకు మంత్రి కేటీఆరే బాధ్యత వహించాలని పీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి మరోమారు ఆరోపించారు. తప్పు చేసిన వారిపై క్రిమినల్ కేసులు పెట్టాలని డిమాండ్ చేశారు. సర్వీస్ కమిషన్‌లో పనిచేస్తున్న ఉద్యోగులు పరీక్షా ఎట్లా రాస్తారు అని రేవంత్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ విషయంలో టీఎస్పీఎస్సీ చైర్మన్, సెక్రెటరీలను విచారించాలని కోరారు. ఆ ఘటనపై సీఎం కేసీఆర్ మంత్రులతో, అధికారులతో సమీక్ష చేశారని, ఆ తర్వాత మంత్రి కేటీఆర్ ఆర్ ప్రెస్ మీట్ పెట్టి ఇద్దరే దోషులని చెప్పారన్నారు. ఇద్దరే దోషులని కేటీఆర్ అలా ఎలా చెప్తారు అని మండిపడ్డారు. పేపర్ లీక్ లో కేటీఆర్ పీఏ తిరుపతి ఇన్వాల్మెంట్ ఉందన్న ఆయన.. తిరుపతి, రాజశేఖర్ ఇద్దరివీ ఒకటే మండలం అని చెప్పారు. వీరిద్వారా పేపర్ లీక్ జరిగిందని ఆరోపించారు. వారి మండలంలో వందకు పైగా మార్కులు వచ్చాయని తెలిపారు. దానిపై ప్రశ్నిస్తేనే తనకు సిట్ నోటీసులు జారీ చేశారని విమర్శించారు. భయపెట్ట డానికి తనకు నోటీసులు ఇచ్చారని రేవంత్ రెడ్డి చెప్పారు. పాదయాత్రలో ఉన్నా సిట్ ముందుకొచ్చానని, తన వద్ద ఉన్న సమాచారం, అభిప్రాయాలను సిట్ చీఫ్ అధికారి ఏఆర్ శ్రీనివాస్ కు ఇచ్చానని స్పష్టం చేశారు. మంత్రి కేటీఆర్ ను విచారించకుండా తనకు, బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ నోటీసులు ఇచ్చారని ఆరోపించారు. కేటీఆర్ మాట్లాడిన ప్రెస్ మీట్ అంశాలతో కూడిన రిపోర్టును సైతం సిట్ కు సమర్పించానని రేవంత్ చెప్పారు. కేటీఆర్ కు ఆ ఇద్దరే దోషులని ఎలా తెలుసు.. అని తాను అడిగినట్టు చెప్పారు. పేపర్ లీకేజీ బీజేపీ కుట్ర అని మంత్రి కేటీఆర్ చెప్పారని, ఆయన వద్ద అన్ని విషయాలు ఉన్నాయని రేవంత్ రెడ్డి ఆరోపించారు. కేటీఆర్ కు సిట్ నోటీసులు ఇచ్చి విచారించండి అని చెప్పానని, గతంలో కేటీఆర్ టీఎస్పీఎస్సీకి వెళ్లి అప్పటి చైర్మెన్ ఘంట చక్రపాణిని కలిసిన ఫొటోలు కూడా ఇచ్చానన్నారు. టీఎస్పీఎస్సీలో కంప్యూటర్లు మార్చాలని చెప్పిన విషయం, సిస్టమ్స్ మార్చిన విషయం చెప్పానని రేవంత్ తెలిపారు. ముందు కేటీఆర్ ను అరెస్ట్ చేసి విచారించాలని చెప్పానన్నారు. సిట్ విచారణ మొదలు పెట్టకముందే కేటీఆర్ అలా చెప్పడంతో తమకు కేటీఆర్ పైనే అనుమానం ఉందని రేవంత్ అన్నారు.

# సూర్యకుమార్ ఎందుకిలా?

## వీక్‌నెస్‌ను ఆసీస్ పసిగట్టిందా

**ముంబై,మార్చి23(సమసమాజం):** టీ20ల్లో ఎంతటి అరివీర భయంకర పేసర్ నైనా చితక్కొట్టే.. సూర్యకుమార్ వన్డేల్లో ఘోరంగా విఫం కావడం అందరినీ ఆశ్చర్యానికి గురి చేస్తోంది. 145 కిలోమీటర్ల వేగంతో నాలుగో స్టంప్, ఐదో స్టంప్ మీద బంతి వేసినా అలవోకగా బౌండరీకో, సిక్సర్ కో తరలించే పంపించే సూర్య వన్డేల్లో మాత్రం ఒక్క బంతికే తడబడుతున్నాడు. విపరీతమైన ఆదరణ ఉండే టీ20 క్రికెట్ లో వచ్చిన పేరు అతడిపై ఒత్తిడి పెంచిందా అనే అనుమానం కలుగుతోంది. అంతేకాక సూర్యకుమార్ లోపాలను ప్రత్యర్థి బౌలర్లు కనిపెట్టారా అనే సందేహమూ వస్తోంది. ఆసీస్ తో సిరీస్ నే తీసుకుంటే ఫుల్లర్ లెంగ్త్ బంతులకు రెండు సార్లు మిచెల్ స్టార్క్ బౌలింగ్ లో ఎల్బీడబ్ల్యూ అయ్యాడు. ఒకసారి రివ్యూ కోరినా.. మరోసారి ఆ అవసరమే లేదని తేలిపోయింది. కొత్తగా క్రీజులోకి అడుగుపెట్టిన సమయంలో సూర్య.. కాస్త అసౌకర్యంగా, నాలుగో స్టంప్ లైన్ లో బలహీనంగా కనిపిస్తాడు. ఇదే అదనుగా వికెట్ టు వికెట్ బౌలింగ్ తో స్టార్క్ అతడి పనిపట్టాడు. మూడో వన్డేలోనూ ఇలానే ఆఫ్ స్టంప్ ఇచ్చేశాడు.సూర్య ఇబ్బందిని గమనించిందో ఏమో..? టీమ్ మేనేజ్ మెంట్ అతడిని మూడో వన్డేలో బ్యాటింగ్ ఆర్డర్ లో చాలా కిందకు ఏడో స్థానంలో దింపింది. దీనికిముందు సూర్య డగౌట్ లో తన స్టాన్స్‌ను సరిచూసుకుంటూ, కెప్టెన్ రోహిత్ శర్మతో ముచ్చటిస్తూ.. మంచి ఇన్నింగ్స్ ఆడాలన్న తపనతో కనిపించాడు. కానీ.. తక్కువ ఎత్తులో వచ్చిన షార్ట్ బాల్ సూర్య ఫ్రంట్ ఫుట్ ను ఛేదించుకుని వెళ్లి వికెట్ గిరాటేసింది. దీంతో




టి20 మెరుపు వీరుడు కొన్ని సెకన్లు క్రీజులోనే కూర్చుండిపోయాడు. ఆసీస్ తో టెస్టులోనూ విఫలమైన సూర్యకుమార్ కు ఇంకా వన్డే అవకాశాలు ఇస్తారా? అంటే కాస్త కష్టమేనని చెప్పొచ్చు. అయ్యర్ అందుబాటులోకి వస్తే ఇక చాన్సే ఉండదు. వాస్తవానికి అయ్యర్ బదులుగా ఈ సిరీస్ లో మధ్యప్రదేశ్ బ్యాట్స్ మన్ రజత్ పటిదార్ ను ఆడిద్దాం అనుకున్నారు. కానీ, టి20 ఫామ్ ను చూసి సూర్య వైపు మొగ్గారు. అతడికేమో కాలం కలిసిరాలేదు. అంతమాత్రాన వన్డే జట్టులో చోటు పూర్తిగా లేదని చెప్పలేం. 32 ఏళ్ల సూర్య మరో మూడు, నాలుగేళ్లు ఆడగలడు. లోపాలను సరిచేసుకుని వస్తే రోహిత్, కోహ్లి రిటైర్మెంట్ తర్వాత ఏర్పడే ఖాళీల్లో సర్దుబాటు కావొచ్చు. హ్యాట్రిక్ డక్ లంటూ సూర్యకుమార్ ను ఆడిపోసుకుంటున్నారు కానీ.. ఈ కోరుకోని రికార్డు దిగ్గజ బ్యాట్స్ మన్ సచిన్ టెండూల్కర్ పేరిట కూడా ఉంది తెలుసా..? సచిన్ 1994లో మూడు మ్యాచ్ ల్లోనూ పరుగులేమీ చేయ కుండా వెనుదిరిగాడు. దిగ్గజ బౌలర్ అనిల్ కుంబ్లే (1996), పేసర్లు జహీర్ ఖాన్ (2003–04), ఇషాంత్ శర్మ (2010–11), జస్ప్రీత్ బుమ్రా (2017–19) వరుసగా మూడు మ్యాచ్ ల్లోనూ ఖాతా తెరవలేకపోయారు. అయితే, వీరు సూర్యలా తొలి బంతికే ఔటయ్యారా అనేది మాత్రం సస్పెన్స్.

### టెస్టు చాంపియన్‌షిప్‌లో

## క్రికెట్‌కు కొత్త జీవం

### ఆదరణ కోల్పోతున్న ఐదు రోజుల ఆటకు మళ్లీ ఊపిరి

**న్యూఢిల్లీ, మార్చి 23 (సమసమాజం):** ప్రపంచ టెస్టు చాంపియన్‌షి టెస్టు క్రికెట్‌కు కొత్త జీవం, సరికొత్త కళ తీసుకొచ్చింది. వన్డే, టీ20ల యుగంలో ఆదరణ కోల్పోతున్నఐదు రోజుల ఆటకు మళ్లీ ఊపిరి పోసింది. ఈ ఏడాది ఫైనల్ బెర్తు కోసం అన్ని జట్లు హోరాహోరీగా తలపడ్డాయి. ఆఖరికి.. భారత్, ఆస్ట్రేలియా జట్లు డబ్ల్యూటీసీ ఫైనల్ చేరాయి. 2021–23 మధ్య కాలంలో రసవత్తరంగా సాగిన ఐదు టెస్టులను ఐసీసీ అత్యుత్తమ మ్యాచ్‌లుగా ఎంపిక చేసింది. వాటిలో న్యూజిలాండ్, శ్రీలంక మధ్య క్రిస్ట్‌చర్చ్‌లో జరిగిన టెస్టు ఫస్ట్ ప్లేస్ దక్కించుకుంది. ఈ టెస్టులో న్యూజిలాండ్ చిరస్మరణీయ విజయం సాధించిందని ఐసీసీ పేర్కొంది. ఆద్యంతం ఉత్కంఠ రేపిన ఆ మ్యాచ్‌లో కివీస్ ఆఖరి బంతికి గెలుపొందింది. ఆ తర్వాతి స్థానంలో పాకిస్థాన్ – ఇంగ్లండ్ (రావల్పిండి, 2022) టెస్టు ఉంది. శ్రీలంక పాకిస్థాన్ (గాలే, 2022) మ్యాచ్ మూడో స్థానంలో నిలిచింది. 2022లో బర్మింగ్‌హమ్ స్టేడియంలో ఇంగ్లండ్ – భారత్ మధ్య జరిగిన టెస్టుకు నాలుగో ప్లేస్ దక్కింది. 2021లో భారత్ – న్యూజిలాండ్ మధ్య జరిగిన కాన్పూర్ టెస్టు ఐదో బెస్టు మ్యాచ్‌గా ఎంపికైంది. క్రికెట్ అభిమానులను మునివేళ్లపై నిలబెట్టిన ఈ ఐదు టెస్టులను ఐసీసీ బెస్ట్ మ్యాచ్‌లుగా పరిగణనలోకి తీసుకుంది. ఈ ఏడాది డబ్ల్యూటీసీ ఫైనల్లో భారత్, ఆస్ట్రేలియా తలపడనున్నాయి. ఇంగ్లండ్‌లోని ఓవల్ స్టేడియం వేదికగా జూన్ 7 నుంచి 11 వరకు ఫైనల్ పోరు జరగనుంది. తొలిసారి డబ్ల్యూటీసీ ఫైనల్ చేరిన ఆసీస్ టెస్టు చాంపియన్‌గా అవతరించాలని భావిస్తోంది. అయితే.. ఇరుజట్లు ఎదురుపడిన బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో భారత్ పైచేయి సాధించింది. 2–1తో సిరీస్ సొంతం చేసుకుంది. దాంతో, ఫైనల్లో ఆసీస్‌పై టీమిండియా ఆధిపత్యం చెలాయించే అవకాశం ఉంది.

# ప్రతిభ కనబరిచిన ఆటగాళ్లకు అవార్డులు

### మిచెల్‌ను వరించిన సర్ రిచర్డ్ హ్యాడ్లీ మెడల్

ఆక్లాండ్,మార్చి23(ఆర్ఎన్ఎ): న్యూజిలాండ్ క్రికెట్ ఈ ఏడాది అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన ఆటగాళ్లకు అవార్డులు ప్రకటించింది. సూపర్ ఫామ్‌లో ఉన్న న్యూజిలాండ్ మిడిలార్డర్ బ్యాటర్ డారిల్ మిచెల్, మహిళా క్రికెటర్ అమేలియా కేర్ ప్రతిష్ఠాత్మక పురస్కారాలకు ఎంపికయ్యారు. న్యూజిలాండ్ క్రికెట్‌లో అత్యుత్తమ అవార్డు అయిన 'సర్ రిచర్డ్ హ్యాడ్లీ మెడల్' ఈ ఏడాది మిచెల్‌ను వరించింది. మొదటిసారి ప్రవేశ పెట్టిన 'డెబీ హాక్లీ మెడల్'ను అమేలియా అందుకుంది. భారత్‌పై వన్డే సిరీస్‌లో విధ్వంసక ఇన్నింగ్స్ ఆడిన ఆల్‌రౌండర్ మైఖేల్ బ్రేస్‌వెల్‌కు అవార్డు దక్కింది. అతను మెన్స్ వన్డే ప్లేయర్ ఆఫ్ ది ఇయర్ మెడల్‌కు ఎంపికయ్యాడు. ఆల్‌రౌండర్ మిచెల్ అనతికాలంలోనే జట్టులో కీలక ఆటగాడిగా



ఎదిగాడు. టెస్టుల్లో గత ఏడాది ఆరంగేట్రం చేసిన అతను నాలుగు సెంచరీలు బాదాడు. నిలకడగా ఆడుతూ టెస్టు ర్యాంకింగ్స్‌లో 8వ స్థానంలో నిలిచాడు. స్వదేశంలో శ్రీలంక, ఇంగ్లండ్‌పై టెస్టు సిరీస్ గెలవడంలో అతను కీలక పాత్ర పోషించాడు. అంతేకాదు ఫస్ట్ క్లాస్ క్రికెట్‌లో రాణించినందుకు అతడికి 'రెడ్‌పాత్ కప్' అవార్డు దక్కింది. బ్యాటుతో, బంతితో చెలరేగే అమేలియా టీ20 మహిళా క్రికెటర్ ఆఫ్ ది ఇయర్ అవార్డుకు ఎంపికైంది. న్యూజిలాండ్ మహిళల జట్టులో ఆమె అత్యధిక పరుగులు చేసిన రెండో క్రికెటర్. 112.20 స్ట్రయిక్ రేటుతో 423 రన్స్ చేసింది. అంతేకాదు బంతితోనూ రాణించి 17 వికెట్లు కూల్చింది. మహిళల ప్రీమియర్ లీగ్ (డబ్ల్యూపీఎల్) లోనూ అమేలియా అదరగొడుతోంది. ముంబై ఇండియన్స్ తరఫున ఆడుతున్న ఆమె జట్టు విజయాల్లో తన వంతు పాత్ర పోషిస్తోంది.

# సత్తా చాటిన పీవీ సింధు,హెచ్‌ఎస్ ప్రణయ్



**న్యూఢిల్లీ,మార్చి 23 (సమసమాజం):** భారత స్టార్ షట్లర్స్ పీవీ సింధు,హెచ్‌ఎస్ ప్రణయ్ సత్తా చాటారు. స్విస్ ఓపెన్ సూపర్ 300 బ్యాడ్మింటన్ టోర్నమెంట్ ప్రీ–క్వార్టర్ ఫైనల్లో అడుగుపెట్టారు. పోయిన ఏడాది ఈ టోర్నమెంట్‌లో చాంపియన్‌గా నిలిచిన సింధు 21–9 21–16 తో జెంజిరా స్టాడెల్మన్(స్విట్జర్లాండ్)ను చిత్తు చేసింది. తర్వాతి రౌండ్‌లో ఈ ఒలింపిక్ విజేత ఇండోనేషియాకు చెందిన పుత్రి కుసుమ వర్దానీతో సింధు తలపడనుంది. పురుషుల సింగిల్స్‌లో వరల్డ్ 9 ర్యాంకర్ అయిన ప్రణయ్ 21–17 19–21 21–17తో ఆల్ ఇంగ్లండ్ ఛాంపియన్‌షిప్ ÷నైలిస్ట్ షి యు కి(చైనా)పై గెలుపొందాడు. ప్రణయ్ తర్వాతి రౌండ్‌లోక్రిస్టో పొపోవ్ (ఫ్రాన్స్)ను ఢీ కొట్టనున్నాడు. ఈరోజు భారత ప్లేయర్ కిదాంబి శ్రీకాంత్, లీ చెక్ యూ (హాంకాంగ్)తో తలపడనున్నాడు. పురుషుల డబుల్స్‌లో సాత్విక్ సాయిరాజ్, చిరాగ్ శెట్టీ తైవాన్‌కు చెందిన ఫాంగ్ చిహ్, ఫాంగ్ జెన్ లీ జోడీని ఎదుర్కోనున్నారు.

### సూర్యకు అండగా నిలిచిన రోహిత్


#### ఒక్క సీరిస్‌తో తప్పు పట్టలేమన్న కెప్టెన్

చెన్నై,మార్చి23(ఆర్ఎన్ఎ): టీమిండియా స్టార్ బ్యాటర్ సూర్యకుమార్ యాదవ్ ఆసిస్‌తో వన్డే సిరీస్‌లో పూర్తిగా విఫలమయ్యాడు. వరుసగా మూడు వన్డేల్లో యాదవ్ డకౌట్ అయ్యి పెవిలియన్‌కు చేరుకున్నాడు. దాంతో అతని ఆటతీరు క్రికెట్ వర్గాల్లో చర్చనీయాంశమైంది. టీ20ల్లో అద్భుతంగా రాణిస్తున్న సూర్యకుమార్.. వన్డేల్లో మాత్రం తన స్థాయికి తగినట్లు ఆడలేకపోతున్నాడని విమర్శలు మొదలయ్యాయి. 23 వన్డేలు ఆడిన సూర్య కేవలం 24.05 సగటుతో 433 పరుగులు మాత్రమే చేయడాన్ని విమర్శకులు ప్రస్తావిస్తున్నారు. కానీ, టీమిండియా కెప్టెన్, స్కిప్పర్ రోహిత్ శర్మ మాత్రం సూర్యకుమార్ యాదవ్‌ను వెనకేసుకొచ్చాడు. మూడు వన్డేల సిరీస్‌లో సూర్యకుమార్ ఆడింది కేవలం మూడు బంతులేనని చెప్పాడు. అతని టైమ్ బ్యాడ్‌గా ఉంది కాబట్టే ప్రతి మ్యాచ్‌లో మంచి బంతినే తొలిబంతిగా ఎదుర్కోవాల్సి వచ్చిందన్నాడు. అతను 15 నుంచి 20 ఓవర్లు క్రీజులో నిలబడితే పరిస్థితి వేరుగా ఉంటుందని కితాబిచ్చాడు. గత రెండేళ్లుగా అతను స్పిన్ బౌలర్‌లను అద్భుతంగా ఎదుర్కోవడం చూశామని, ఈ ఒక్క సిరీస్‌లో విఫలమైనంత మాత్రాన సూర్య ఆటతీరును శంకించాల్సిన అవసరం లేదని వ్యాఖ్యానించాడు. భారత్–ఆస్ట్రేలియా జట్ల మధ్య జరిగిన మూడు వన్డేల సిరీస్‌లో మూడు మ్యాచ్‌లు ఆడిన సూర్యకుమార్ యాదవ్.. ఆ మూడు మ్యాచ్‌లలోనూ తొలి బంతికే డకౌట్ రూపంలో వెనుదిరిగాడు.




### బాలయ్య, అనిల్ రావిపూడి కాంబినేషన్

### ఉగాది సందర్భంగా పోస్టర్ రిలీజ్





అఖండ, వీర సింహా రెడ్డి రెండు సూపర్ హిట్ సినిమాల తర్వాత బాలకృష్ణ ప్రస్తుతం తన 108వ సినిమా సెట్స్ మీద ఉంది. అనీల్ రావిపుడి డైరెక్షన్ లో తెరకెక్కుతున్న ఈ సినిమా నుంచి ఫస్ట్ లుక్ పోస్టర్ రిలీజైంది. ఉగాది సందర్భంగా రిలీజ్ చేసిన ఈ పోస్టర్ నందమూరి ఫ్యాన్స్ ని ఫుల్ ఖుషి చేసింది. బాలకృష్ణ ఫస్ట్ లుక్ అయితే అరుపులు పెట్టించేలా ఉంది. దిస్ టైం బియాండ్ యువర్ ఇమాజినేషన్ అని మీరు ఎన్ని ఊహించికున్న అంతకుమించేలా ఈ సినిమా ఉంటుందని ఫస్ట్ లుక్ పోస్టర్ తోనే చెప్పేశాడు అనీల్ రావిపుడి. పటాస్ నుంచి ఈ3 వరకు డైరెక్టర్ గా తను ఎప్పుడూ ఫెయిల్ అవని అనీల్ రావిపుడి ఫస్ట్ టైం ఒక పక్కా మాస్ హీరోతో సినిమా చేస్తున్నాడు. అయితే ఈ సినిమాలో బాలయ్య మార్క్ మాస్ అంశాలు ఉంచుతూనే తన మార్క్ కామెడీని కూడా మిక్స్ చేస్తాడని తెలుస్తుంది.సినిమా ఫస్ట్ లుక్ తోనే నందమూరి ఫ్యాన్స్ ని సర్ ప్రైజ్ చేశాడు అనీల్ రావిపుడి. ఇక సినిమా కూడా నెక్స్ట్ లెవెల్ లో ఉండబోతుందని చెప్పొచ్చు. ఈ సినిమాలో బాలయ్యని ఓ రేంజ్ లో చూపించబోతున్నాడు అనీల్ రావిపుడి.స్వతహాగా బాలకృష్ణ అభిమాని అయిన అనీల్ రావిపుడి ఒక అభిమాని ఆయన్ను ఎలా చూడాలని అనుకుంటున్నారో అలా బాలకృష్ణని చూపించాలని ఫిక్స్ అయ్యారు. ఎన్.బి.కె 108 సినిమాలో బాలకృష్ణ సరసన కాజల్ అగర్వాల్ హీరోయిన్ గా నటిస్తుంది. శ్రీలీల కూడా నటిస్తున్నట్టు తెలిసిందే. ఈ సినిమాలో ఇంకా చాలా సర్ ప్రైజ్ లు ఎ÷–లాన్ చేశాడట అనీల్ రావిపుడి. అఖండ, వీర సింహా రెడ్డి హిట్ మేనియాను ఈ సినిమాతో కూడా కొనసాగించాలని చూస్తున్నారు బాలకృష్ణ. ఫ్యాన్స్ ఎన్ని అంచనాలతో వచ్చినా దానికి మించే ఈ సినిమా ఉంటుందని ఫస్ట్ లుక్ పోస్టర్ తోనే చెప్పకనే చెప్పాడు అనీల్ రావిపుడి. మరి ఔఃఐ108 ఏ రేంజ్ లో సంచలనాలు సృష్టిస్తుందో చూడాలి. ఈ సినిమాకు కూడా థమన్ మ్యూజిక్ అందిస్తున్నారు. ÷న్ స్క్రీన్ బ్యానర్ లో హరీష్ పెద్ది సాహు గారపాటి ఈ మూవీ నిర్మిస్తున్నారు.

# ఎన్టీఆర్ 30 షూటింగ్ ప్రారంభం

### పవర్‌ఫుల్ రోల్‌లో ఎన్టీఆర్ పాత్ర

### వెల్లడించిన డైరెక్టర్ కొరటాల శివ




నందమూరి అభిమానులు ఎప్పుడెప్పుడా అని ఎంతో ఆసక్తికగా ఎదురుచూస్తున్న ఎన్టీఆర్ 30 ప్రాజెక్ట్ ఎట్టకేలకు ప్రారంభం అయ్యింది. డైరెక్టర్ కొరటాల శివ దర్శకత్వంలో ఎన్టీఆర్ నటిస్తున్న ఈ సినిమాపై ఇప్పటికే భారీ అంచనాలు నెలకొన్నాయి. ఇందులో బాలీవుడ్ బ్యూటీ జాన్వీ కపూర్ హీరోయిన్ గా చేస్తుంది. ఈ సినిమా పూజా కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డైరెక్టర్ రాజమౌళి డైరెక్టర్ ప్రశాంత్ నీల్ ప్రకాష్ రాజ్, శ్రీకాంత్, జాన్వీ కపూర్ హాజరయ్యారు. ఈ సినిమాలో ఎన్టీఆర్ క్యారెక్టర్ ఎలా ఉంటుంది? కథ ఏమిటి? అనే విషయాలపై డైరెక్టర్ కొరటాల క్లారిటీ ఇచ్చారు. 'అనగనగా సముద్ర తీర ప్రాంతం... మనం మర్చిపోయిన భూభాగం.. ఆ ప్రాంతంలో మనుషుల కంటే ఎక్కువగా మృగాలు ఉంటాయి. భయం అంటే ఏమిటో తెలియని మృగాలు అవి. దేవుడు అంటే భయం లేదు. చావు అన్నా భయం లేదు. కానీ ఒక్కటి అంటే భయం. ఆ భయం .. ఎన్టీఆర్ పాత్రను ఉద్దేశిస్తూ... కొరటాల శివ మాట్లాడారు. ఇక ఈ సినిమాలో మృగాలు వంటి మనుషులను భయపెట్టే మగాడిగా చాలా శక్తివంతంగా ఎన్టీఆర్ క్యారెక్టర్ ఉంటుందని ఆయన క్లారిటీ ఇచ్చారు. ఎన్టీఆర్ హీరోగా సినిమా చేయడం గురించి కొరటాల శివ మాట్లాడుతూ ఎన్టీఆర్‌తో రెండోసారి సినిమా చేస్తున్నా. 'జనతా గ్యారేజ్' తర్వాత ఆయన్ను డైరెక్ట్ చేస్తున్నాను. మళ్ళీ ఆయనతో పని చేయడం నిజంగా అదృష్టం. ఈ తరంలో అత్యుత్తమ నటులలో ఎన్టీఆర్ ఒకరు. నాకు సోదరుడితో సమానం అని వివరించారు. ఇక జనతా గారేజ్ తర్వాత ఎన్టీఆర్ కొరటాల శివ కాంబోలో వస్తున్న చిత్రం కావడంతో భారీ అంచనాలు నెలకొన్నాయి. సినిమాకు నందమూరి కళ్యాణ్ రామ్ నిర్మాతగా




వ్యవహరిస్తున్నారు. అనిరుధ్ రవిచంద్ర మ్యూజిక్ అందిస్తున్నారు.

# ఉగాది నాడు నిరాశ పరిచారు

### విరూపాక్ష పోస్టర్‌పై సంయుక్తా మీనన్

ప్రస్తుతం టాలీవుడ్‌లో ఎక్కువగా వినిపిస్తున్న పేరు సంయుక్త మీనన్. ఈ మలయాళ భామ 'భీమ్లా నాయక్' తో తెలుగు చిత్ర పరిశ్రమలో అడుగుపెట్టింది. అనంతరం కల్యాణ్ రామ్ హీరోగా వచ్చిన 'బింబిసార' , తాజాగా ధనుష్ హీరోగా వచ్చిన 'సార్' సినిమాలతో వరుస హిట్లు అందుకుంది. హ్యాట్రిక్ హిట్స్ సాధించడంతో ఈ బ్యూటీ క్రేజ్ అమాంతం పెరిగిపోయింది. దీంతో చాలామంది హీరోలు, దర్శక నిర్మాతలు తమ సినిమాల్లో సంయుక్తని హీరోయిన్‌గా నటింపజేసేందుకు ఇంట్రెస్ట్ చూపిస్తారు. సంయుక్త ఇప్పటికే మెగా మేనల్లుడు సాయి ధరమ్ తేజ్ హీరోగా చేస్తున్న 'విరుపాక్ష' మూవీలో హీరోయిన్‌గా నటిస్తున్నది. తాజాగా ఆ మూవీ మేకర్స్‌పై సోషల్ మీడియా వేదికగా అసహనం వ్యక్తం చేసింది. ఉగాది సందర్భంగా తన తన క్యారెక్టర్ పోస్టర్ విడుదల ఏస్తామన్న విషయంపై నిలదీసారు. ఉగాది పర్వదినాన నా క్యారెక్టర్ పోస్టర్ విడుదల చేస్తానని హామీ ఇచ్చారు కదా. ఏమైంది.. పోస్టర్ ఎక్కడా?' అని ఎస్‌వీసీసీ సంస్థని ట్యాగ్ చేస్తూ తన నిరాశను వ్యక్తం చేసింది. ఈ పోస్ట్ ప్రస్తుతం నెట్టింట వైరల్‌గా మారింది. సంయుక్త ట్వీట్‌కి నిర్మాణ సంస్థ అధికారిక వెబ్‌సైట్ ద్వారా స్పందిస్తూ.. ఈ బ్యూటికి క్షమాపణలు మేకర్స్ చెప్పారు. ఎస్‌వీసీసీ బ్యానర్‌పై బీవీఎస్ఎన్ ప్రసాద్ నిర్మిస్తున్న ఈ మూవీకి కార్తిక్ దండు దర్శకత్వం వహిస్తున్నాడు. కొన్ని రోజుల క్రితం ఈ చిత్ర టీజర్‌ని మేకర్స్



విడుదల చేయగా.. మంచి రెస్పాన్స్ అందుకుంది. ఆ టీజర్‌ని బట్టి మూఢనమ్మకాల నేపథ్యంలో ఈ సినిమాని తెరకెక్కించినట్లు అర్థమవుతోంది. కాగా.. సమ్మర్ కానుకగా ఈ చిత్రాన్ని విడుదల చేయడానికి మేకర్స్ సిద్ధమవుతున్నారు.

Edited, Printed, Published & owned by **GOSUKONDA PRUDHVIRAJU**, Published From, H.No. 6-17, VI:PALIVELA, MANDAL:MUNUGODE, DIST: NALGONDA - 508244, TELANGANA, Printed at **Panidhar PUBLICATIONS**. H.NO: 6-17, VI:PALIVELA, MANDAL:MUNUGODE, DIST: NALGONDA - 508244, Editor: **GOSUKONDA PRUDHVIRAJU**,
RNI.TELTEL/2016/ 73311, Cell:8464816456 Email: samasamajamdaily@gmail.com, Website: www.samasamajam.in